



# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 07-04-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 180 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# మీ భవిష్యత్తు.. నా బాధ్యత



- చంద్రన్న బీమా రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు పెంపు
- ఏపీని పోషకాహార లోపం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం
- డ్వాక్రా మహిళలకు ఉచితంగా స్మార్ట్ ఫోన్లు
- ప్రైవేటు దేవాలయాల అర్చకులకు చంద్రన్నబీమా

### తెదేపా మేనిఫెస్టో విడుదల

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల వేళ తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రణాళికను విడుదల చేసింది. ఆ పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు మేనిఫెస్టోలోని ముఖ్యంశాలను శనివారం ప్రకటించారు. తొలుత దుర్గమ్మను దర్శించుకుని మేనిఫెస్టోకు పూజలు చేయించిన సీఎం.. ఉండవల్లిలోని ప్రజావేదికలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో

తరువాయి 7లో..

# కొత్త అధ్యాయానికి నాంది

- మద్యపాన నిషేధం..అగ్రిగోల్డ్ బాధితులకు మేలు
- అందరికీ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ
- పోలీసులకు వారాంతపు సెలవు అమలు

### వైకాపా మేనిఫెస్టో విడుదల

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఎన్నికలకు సంబంధించి వైకాపా ఎన్నికల మేనిఫెస్టోను ప్రకటించింది. ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి

తరువాయి 7లో..



## మళ్ళీ నేనే వస్తా : నరేంద్ర మోదీ

ముంబై : దేశంలో మళ్ళీ బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వమే ఏర్పాటవుతుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. ఈసారి కూడా బీజేపీకి సానుకూల పవనాలు పెద్ద ఎత్తున కనిపిస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా

తరువాయి 2లో..



## మళ్ళీ మన స్వేచ్ఛను రాబట్టుకోవాలి : సోనియా గాంధీ

న్యూఢిల్లీ : భారత దేశ వైవిధ్యాన్ని అంగీకరించడానికి తిరస్కరించేవారు తమను తాము దేశభక్తులుగా చెప్పుకుంటున్నారని కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ మండిపడ్డారు. శనివారం ఆమె పీపుల్స్ ఎజెండా - జన్ సరోకర్ 2019

తరువాయి 2లో..



## మాట నిలబెట్టుకున్న లక్ష్మీనారాయణ

విశాఖపట్నం : జనసేన కీలక నేత, విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ అభ్యర్థి వీవీ లక్ష్మీనారాయణ బాండ్ పేపర్‌పై మేనిఫెస్టో విడుదల చేశారు. మేనిఫెస్టోను బాండ్ పేపంపై విడుదల చేస్తానని.. గతంలోనే ఆయన మాటిచ్చిన విషయం తెలిసిందే. రీచ్ యువర్ ఎంపీ పేరిట మొబైల్ యాప్ రూపొందించి.. ప్రజలకు నిత్యం సేవలు అందించేందుకు కృషి చేస్తానని లక్ష్మీనారాయణ హామీ ఇచ్చారు. నియోజకవర్గానికి సంబంధించిన మేనిఫెస్టోను ఉగాది పర్వదినం సందర్భంగా విడుదల చేసిన ఆయన.. విశాఖను దేశంలోనే అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దుతానన్నారు. మూడు నెలలకోసారి

తరువాయి 2లో..











# ఘనంగా ఉగాది సంబరాలు



డాబాగార్డెన్స్: ఉగాది పర్వదినాన్ని విశాఖ నగర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నేతలు రెహమాన్, పట్టాభి, అప్పలరాజు, గనగళ్ల సత్యవతి తదితరులు నందమూరి తారక రామారావు విగ్రహాన్ని పూలమాలతో ఆవిష్కరించి పూజించారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకురాలు గనగళ్ల సత్య మాట్లాడుతూ తెలుగు సంప్ర దాయానికి ప్రతీకగా నందమూరి తారకరామారావు నిలిచారన్నారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవం, గుండెచప్పుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. విశాఖ దక్షిణ నియోజకవర్గ ప్రజలకు వాసుపల్లి గణేష్ కుమార్ ర్ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను అందించి విశాఖ దక్షిణ నియోజకవర్గ చంద్రబాబు గా పేరుగాంచారని సత్య పేర్కొన్నారు. వాసుపల్లి హయాంలో తనకు, ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందాయని ఎల్లప్పుడు నియోజకవర్గానికి వాసుపల్లి ఎమ్మెల్యే గా ఉండాలని ఉగాది పర్వదినం పురస్కరించుకొని ఆమె ఆకాంక్షించారు.

ఉగాది సందర్భంగా అందరి జీవితంలో సుఖశాంతులు నింపాలని సత్య కోరారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు మాట్లాడుతూ ఉగాది శుభాకాంక్షలు నగర ప్రజలకు తెలియజేశారు. అనంతరం పంచాంగ పఠనం కార్యక్రమం జరిగింది.

# పాప పరిహార పశ్చాత్తాప పాదయాత్ర



పాదయాత్ర చేస్తున్న క్రైస్తవులు

నర్సీపట్నం : పెదబొడ్డేపల్లి ఆర్‌సిఎం చర్చి ఆధ్వర్యంలో ఫాదర్ ప్రదీప్ సారధ్యంలో శనివారం పాప పరిహార పశ్చాత్తాప పాదయాత్ర పెదబొడ్డేపల్లి నుంచి శనివారం ఉదయం 7 గంటలకు ప్రారంభించారు. క్రీస్తు శ్రమలను ధ్యానిస్తూ పాపములకై పశ్చాత్తాపడేందుకు ఈ పాదయాత్ర నిర్వహించారు. పాకలపాడు మేరీమాత పుణ్యక్షేత్రం వరకు ఈ పాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా ఫాదర్ ప్రదీప్ మాట్లాడుతూ తపస్సు కాలంలో క్రీస్తు శ్రమలను ధ్యానిస్తూ పాపములకై పశ్చాత్తాపడమే ఈ పాదయాత్ర చేస్తున్నామన్నారు. ఈ పాదయాత్ర ద్వారా మన పాపములకై పశ్చాత్తాపడుటకు, క్రీస్తు ప్రేమకు సాక్షమిచ్చుటకు ఈ పాదయాత్ర ఎంతో తోడ్పడుతుందన్నారు. ఈ పాదయాత్రలో అధిక సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.

## వైసీపీలో చేరిన టీడీపీ కుటుంబాలు

నాతవరం : వైసిపిలోకి పంచాయతీ మాసయ్యపేట గ్రామం నుండి పది టీడీపీ కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిని వైసిపి నియోజకవర్గ అభ్యర్ధి పెట్ల ఉమాశంకరగణేష్ సోదరుడు, సినీహీరో సాయిరాంశంకర్ ఆధ్వర్యంలో వీరు చేరారు.

మొదటి పేజీ తరువాయి

## మళ్ళీ నేనే వస్తా : నరేంద్ర మోదీ

ఆయన మాట్లాడుతూ 2014లో కన్నా 2019లో ఎక్కువ లోక్‌సభ స్థానాల్లో తమకు విజయం లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈసారి కూడా సంపూర్ణ ఆధిక్యతతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. గత ఐదేళ్ళ పరిపాలన సంతృప్తికరంగా ఉందని, చాలా చాలా బాగుందని చెప్పారు. 2014 లోక్‌సభ ఎన్నికల ప్రచారం సందర్భంగా ఇచ్చిన వాగ్దానాలన్నీ నెరవేర్చారా? అని అడిగినపుడు మోదీ స్పందిస్తూ, అన్నీ పూర్తయిపోతే, ప్రపంచం ఆగిపోతుందన్నారు. పెద్ద నోట్ల రద్దు గురించి మాట్లాడుతూ, ఈ నిర్ణయం రాజకీయ లెక్కలకు సరిపోకపోవచ్చునని, అయితే దీనిని దేశ ప్రయోజనాల కోసం తీసుకున్నామని చెప్పారు. దీనివల్ల రూ.1.30 లక్షల కోట్లు రాబట్టగలిగామని, దీనిపై పన్ను విధించామని చెప్పారు. దాదాపు 3.38 లక్షల బూటకపు కంపెనీలను గుర్తించి, కఠిన చర్యలు తీసుకున్నామన్నారు. అంతేకాకుండా పన్నుల చెల్లింపును ప్రోత్సహించిన నిర్ణయం ఇదేనన్నారు. పన్నుల చెల్లింపు రెట్టింపు అయిందన్నారు.

## మళ్ళీ మన స్వేచ్ఛను రాబట్టుకోవాలి : సోనియా గాంధీ

కార్యక్రమంలో పాల్గొన్నారు.

నేడు మనకు ఓ కొత్త దేశభక్తి నిర్వచనం చెప్తున్నారు. వైవిధ్యాన్ని అంగీకరించనివారు దేశభక్తులనిపించుకుంటున్నారు. ఆహారం, వస్త్ర ధారణ, భావ ప్రకటన స్వేచ్ఛల విషయంలో కొందరి నిరంకుశత్వాన్ని మనం సహించాలని ఆశిస్తున్నారు అని సోనియా గాంధీ అన్నారు. తిరోగమన శక్తులు క్రమబద్ధంగా మన వ్యవస్థలను కూలదోశాయన్నారు. గత 65 ఏళ్ళలో ఏర్పాటు చేసిన సంక్షేమ నిర్మాణాన్ని ప్రస్తుత ప్రభుత్వం నాశనం చేసిందన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీయే ప్రభుత్వం కోట్లాది భారతీయుల కలలు, ఆకాంక్షలకు రూపమిచ్చిందన్నారు. ప్రభుత్వం, పౌర సమాజం కలిసిమెలిసి పని చేశాయన్నారు.

## మాట నిలబెట్టుకున్న లక్ష్మీనారాయణ

మేనిఫెస్టో అమలుపై నివేదిక విడుదల చేస్తానన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో సిటిజెన్ సర్వీస్ సెంటర్లను ఏర్పాటు చేస్తామని, ప్లాస్టిక్ ఫ్రీ విశాఖ కోసం ప్రణాళికలు తయారు చేస్తామని మేనిఫెస్టోలో తెలిపారు. పరిశ్రమల నుంచి వెలువడే కాలుష్యాన్ని నివారించి.. మత్స్యసంపదను పరిరక్షిస్తామన్నారు. వాహన కాలుష్య నివారణ కోసం ఎలక్ట్రిక్ బస్సులు, ఈ - ఆటోలకు అధిక ప్రాధాన్యతనిస్తామన్నారు. ప్రజలందరి భాగస్వామ్యంతో, సమిష్టి కృషితో లక్ష్యాలను సాధిస్తామని లక్ష్మీనారాయణ అన్నారు.

# అవినీతి అనకొండ గంటా

- వైఎస్సార్ హయాంలోనే ముస్లింలకు పెద్దపీట
- ముస్లింలంతా.. వైసీపీ వెంటే..!
- ముస్లిం సంక్షేమానికి కృషి - కె.కె.రాజు



విశాఖపట్నం : ముస్లింలు వైఎస్సార్ కాంగ్రెస్ వెంటనేనని, వారి సంక్షేమాన్ని పట్టించుకున్న ఏకైక ముఖ్యమంత్రి దివంగత మహానేత వైస్సారేనని ముస్లిం మత పెద్దలు స్పష్టం చేశారు.

శనివారం నగరంలోని అక్కయ్యపాలెం చిన్నూరు మసీదు వద్ద వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర నియోజకవర్గ అభ్యర్థి కె.కె.రాజు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం నేత పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి ఐ.హెచ్.ఫారూఖీ ఆధ్వర్యంలో స్థానిక ముస్లిం మత పెద్దలతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు.

ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన ఘనత వైఎస్సార్‌దేనన్నారు. ఆయన బాటలోనే నడుస్తోన్న మడమ తిప్పని, మాట తప్పని జననేత జగన్ ముస్లింల సంక్షేమానికి కృషి చేస్తారని భరోసా ఇచ్చారు.

టీడీపీ తరపున పోటీలో ఉన్న అవినీతి అనకొండ గంటా శ్రీనివాసరావుకు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు.

ఒక్కో నియోజకవర్గాన్నీ తింటూ.. తింటూ.. ఇపుడు విశాఖ ఉత్తర నియోజకవర్గంపై ఆయన కన్ను పడిందన్నారు. ఇక్కడున్న కొండలు, ఖాళీ స్థలాలు మింగేయడానికే ఇక్కడి నుంచి బరిలోకి దిగుతున్నారని ఆక్షేపించారు. ఫారూఖీ మాట్లాడుతూ ముస్లిం, మైనార్టీలంతా వైఎస్సార్‌సీపీతోనే ఉన్నారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కె.కె.రాజు వెంట వార్డు అధ్యక్షుడు ముత్యం సూర్యారావు, పోతు సత్యనారాయణ, ముత్యం సుధ, నవాబు, బాబ్‌జాన్, రాము, రేష్మ, స్థానిక ముస్లిం నాయకులు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మేమంతా వైసీపీ వెంటే

- సిగ్గుమాలిన నాయకుల్ని పట్టించుకోవద్దు - సంఘీభావం తెలిపిన వార్డు అధ్యక్షులు



విశాఖపట్నం : నీతిమాలిన నాయకుల్ని పట్టించుకోం. రాజకీయ ఊసరవెల్లి గంటా శ్రీనివాస రావు వెంట వెళ్లే నేతల నయితే అస్సలు ఖాతరు చేయాల్సిన పనిలేదు. ఎన్నికలకు నాలుగు రోజుల ముందు ముడుపులకు కక్కుర్తిపడే ఇలాంటి నేతల తీరుతో వైఎస్సార్ సీపీ విజయాన్ని అడ్డుకోగలమన్న భ్రమలుంటే.. అలాంటి వారికి చెంపపెట్టుగా మా చర్యలుంటా యంటూ..

విశాఖ ఉత్తర నియోజకవర్గంలోని వార్డు అధ్యక్షులు ముక్తకంఠంతో నినదించారు. ఉత్తర నియోజకవర్గంలోని ఓ నేత గంటా ఇచ్చిన ముడుపులకు అమ్ముడుయిన విషయం తెలియడంతో వార్డు అధ్యక్షులంతా పార్టీ కార్యాలయానికి వచ్చారు. పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు, ఎమ్మెల్సీ కంతేటి సత్యనారాయణరాజు, అధికార ప్రతినిధి సనపల చంద్రమౌళి ఆధ్వర్యంలో వీరంతా కె.కె.రాజుకు సంఘీభావం ప్రకటించారు.

ఈ నాలుగు రోజులు చావోరేవో అన్నట్టుగా పార్టీ విజయానికి కృషి చేస్తామని తేల్చిచెప్పారు. ఎవరో ఒకరు పార్టీని వీడితే వందలాది మంది కార్యకర్తలు మరింత కసితో పనిచేస్తారని స్పష్టం చేశారు.

# వాసుపల్లి గెలుపుకోసం ముస్లిలు కృషి



విశాఖపట్నం : విశాఖ దక్షిణ 24 వ వార్డు చెందిన ముస్లింలు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కు మద్దతు తెలియజేశారు. హజ్రత్ యాసీన్ బాబా దర్గా అసోసియేషన్ పెద్దలు సయ్యద్ రసూల్, మహమ్మద్ బషీర్, ఖుర్షద్ అలామ్, షరీఫ్ బాయ్, హయాతుల్లా, అబ్దుల్ సభాన్, షేఖ్ బుడాన్ తదితరులు. కలిశారు. ముస్లింల సంక్షేమం కోసం ఎంతగానో శ్రమిస్తున్న ఎమ్మెల్యే మరోమారు గెలిపించుకుంటామని ప్రకటించారు. ముస్లింలందరూ ఎన్నికల్లో ఓట్లు వేసి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. టిడిపితోనే ముస్లింల సంక్షేమమనీ స్పష్టం చేశారు. ముస్లింల కోసం టీడీపీ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిందని, ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని పెద్దలు అన్నారు. అందుకే టీడీపీకి మద్దతు ఇస్తున్నట్టు, ముస్లిం అందరూ వైపే ఉంటున్నట్లు తెలిపారు.

విశాఖ దక్షిణ 21 వ వార్డు, కేజీహెచ్ వార్డు బాయ్ కాలనీకి చెందిన యువత ఈరోజు టిడిపిలో చేరారు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పేద ప్రజల సంక్షేమం కోసం, పార్టీ విజయం కోసం శ్రమించాలని ఎమ్మెల్యే వారికి సూచించారు. బడుగు బలహీన వర్గాల కోసం టీడీపీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి పనులను చూసి పార్టీలో చేరామని యువత తెలిపారు.

ప్రజలు అడిగిన అన్ని అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేశానని తెలిపారు. దక్షిణ నియోజకవర్గాన్ని గణనీయంగా అభివృద్ధి చేశానన్నారు.ప్రజల కోసం కష్టపడుతున్న మీ సేవకుడుకు మరోమారు ఆశీస్సులు అందించాలని కోరారు. నిరుపేద కుటుంబాల్లో ఎవరైనా అనారోగ్యం బారిన పడితే ఆ కుటుంబం పరిస్థితి దయనీయంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యం, మందులు ఖర్చులకు వారు ఎంతగానో ఆందోళన చెందుతున్నారని విచారం వ్యక్తం చేశారు.

అటువంటి నిరుపేదల వైద్యానికి ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. వారి వైద్యం, మందుల ఖర్చులకు భరోసా అందించిందన్నారు. నిరుపేదలకు అండగా నిలిచే ఇటువంటి ప్రభుత్వానికి మరోమారు పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు. బొట్టా పరదేశీయాదవ్ వినయ్, సూరిబాబు, సంతోష్, నరసమ్మ, చిన్నమ్మలు, కొండ, నాని, మంగ వేణి తదితరులు పాల్గొన్నారు.

## కె.కె.రాజును కలిసిన 'గుంటూరు' దంపతులు

- వైసీపీలోకి భారీగా యువకులు చేరిక



విశాఖపట్నం : తాజాగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరిన కాంగ్రెస్ పార్టీ నేతలు గుంటూరు భారతి, నరసింహమూర్తి దంపతులు శనివారం ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజును ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. జగన్ సమక్షంలో పార్టీలో చేరిన వీరు.. ఆయన్ని కలిసి తమ పూర్తి స్థాయి మద్ధతు తెలిపారు. నియోజకవర్గంలో కె.కె.రాజు విజయానికి పూర్తిగా సహకరిస్తామన్నారు. పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు కంతేటి సత్యనారాయణరాజు, ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు చొక్కాకుల వెంకటరావు గుంటూరు దంపతులతో మాట్లాడి వారికి బలమున్న ప్రాంతాల్లో పార్టీని మరింత పటిష్టం చేసి, విజయానికి దోహదపడాల్సిందిగా కోరారు. వీరి ఆధ్వర్యంలోనే వివిధ వార్డులకు చెందిన యువకులు వైఎస్సార్ సీపీలో చేరారు. పార్టీ ఉత్తర నియోజకవర్గ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు యువకుల మెడలో కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానంపలికారు. బల్లా శ్రీనివాస్, కె.అనంత్, ఎస్.షణ్ముఖరావు, రమేష్, కె.గోపాల్ ఆధ్వ ర్యంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లా డుతూ పార్టీ విజయానికి వారి ప్రాంతాల్లో కృషి చేయా ల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాణాల శ్రీనివాస్ కూడా పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ప్రవేశానికి దరఖాస్తులు

రావికమతం : మరుపాక ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కృష్ణవేణి తెలిపారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ సిఎస్ఈ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని, దీనికి పదవ తరగతి హాల్ టిక్కెట్ నెంబరు, ఆధార్ ఉండాలన్నారు. ఈ నెల 30లోగా పూర్తి చేయాలన్నారు.

# టీడీపీ కార్యకర్తకు ట్రైసైకిల్ అందజేత



సీనియర్ కార్యకర్తకు ట్రైసైకిల్ అందజేస్తున్న విజయ్

నర్సీపట్నం : మండలంలోని చెట్టుపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్తకు అయ్యన్న యువసేన అధ్యక్షులు చింతకాయల విజయ్ ట్రైసైకిల్‌ను శనివారం బహుకరించారు.. విజయ్ మాట్లాడుతూ నడవ టానికి ఇబ్బంది పడుతున్నందున దీన్ని అందజేశా మన్నారు. అనంతరం ట్రైసైకిళ్లను అయ్యన్న కుటుంబ సభ్యులు జెండా ఊపి ప్రారంభించారు.

# జగన్ పర్యటనను జయప్రదం చేయాలి



అనకాపల్లి : వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డి అనకాపల్లి పర్యటనను జయప్రదం చేయాలని పార్లమెంట్ నియోజవర్గ పరిశీ టలకుడు దాడి రత్నాకర్ పిలుపునిచ్చారు. శనివారం రింగ్‌రోడ్‌లో తన కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివారం ఉదయం 9 గంటలకు జగన్మోహన్‌రెడ్డి నెహ్రుచౌక్‌లో బహిరంగ సభను ఉద్దేశించి ప్రసంగిస్తారని తెలిపారు. కార్యకర్తలు, అభిమానులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలన్నారు. ముందుగా ఉగాది వేడుకలను కార్యకర్తల సమక్షంలో నిర్వహించారు. పంచాంగం పుస్తకాలను మిఠాయిలు పంపిణీ చేసారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు, సూరిశెట్టి రమణఅప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు భాష పద్యాలలో మాధుర్యం ఎంతో గొప్పది

## - తెలుగు కవి పట్టా అప్పారావు



డాబాగార్డెన్స్: ప్రస్తుత కాలంలో ఆంగ్ల భాష పై మోజుతో తెలుగులోని తీయదనాన్ని, పద్యాలలో కమ్మదనాన్ని నేటి యువతరం పెడచెవిన పెడుతోంది అని, తెలుగు భాష ఔన్నత్యాన్ని కాపాడడమే తన లక్ష్యమని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, తెలుగు కవి, ఎల్ఐసి అడ్వైజర్ చైర్మన్ క్లబ్ మెంబెర్, ఎల్ఐసి ఏజెంట్ అసోసియేషన్ విశాఖ డివిజనల్ వైస్ ప్రెసిడెంట్ పట్టా అప్పారావు పేర్కొన్నారు. శనివారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఉగాది గొప్పదనాన్ని ఆయన వివరించారు. ఉగాది యుగానికి ఆరంభమని, తెలుగు సంవత్సరాది గా అందరికి విదితమైన, తెలుగు సాంప్రదాయం ప్రపంచంలోని సాంప్రదాయ కన్నా ఎంతో విశిష్టమైనది అన్నారు. తన కుమార్తెలు చరిస్మా సాయి, శ్రీ లహరిక శ్రీ, అర్ధాంగి క ృష్ణవేణి లు తెలుగు సంస్క ృతి, సాంప్రదాయాలపై మక్కువ కలిగి ఉన్నారన్నారు. ఉగాది పర్వదినం అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని పట్టా అప్పారావు ఆకాం క్షించారు. తనకు సహస్ర వీర అవార్డు, వరల్డ్ టాప్ డివిజనల్ రికార్డ్స్, టాప్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ఇలా ఎన్నో అరుదైన అవార్డులు, పురస్కారాలు అందాయన్నారు. యువతరం తెలుగు భాషపై పట్టు సాధించి తల్లిలాంటి తెలుగు భాషను మరువకూడదని ఆయన హితవు పలికారు.

# అభివృద్ధి సంక్షేమం టీడీపీతోనే సాధ్యం



మాట్లాడుతున్న అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం : అభివృద్ధి, సంక్షేమం కోసం టీడీపీకి ఓటు వేయాలని నర్సీపట్నం టీడీపీ అభ్యర్థి, మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. శనివారం ధర్మసాగరం గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు పసుపు కుంకుమ, రైతులకు రుణమాఫీ, వృద్దులు, వితంతువులు, దివ్యాంగులకు పింఛన్లతో ఆదుకున్నారని తెలిపారు. నవ్యాంధ్ర రధసారధి చంద్రబాబుకు మరోసారి అవకాశం ఇవ్వాలన్నారు. నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధి చేశానన్నారు. ఈ సందర్భంగా సైకిల్‌కు ఓటు వేయాలని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సుకల రమణమ్మ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నియోజకవర్గ క్రైస్తవ సంఘాలు అయ్యన్నకు మద్దతు



ప్రార్థనలో పాల్గొన్న అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం : నర్సీపట్నం సిబిఎం కాంపౌండ్‌లో నియోజకవర్గ క్రైస్తవ సంఘాలు నర్సీపట్నం టీడీపీ అభ్యర్థి అయ్యన్నపాత్రుడు గెలుపు కోసం ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అయ్యన్న మాట్లాడుతూ నేను చిన్ననాటి నుండి క్రైస్తవ స్నేహితులతోనే, వారి మధ్యనే పెరిగాను, నేను చదువుకుంది కూడా క్రైస్తవ స్కూల్‌లోనే అని అన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్ని తీర్చామని, అభివ అద్ధి ని చూసి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని మంత్రి అయ్యన్న కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపి అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ సోదరి రమాకుమారి, మంత్రి సోదరుడు చింతకాయల సన్యాసిపాత్రుడు, అయ్యన్న యువసేన అధ్యక్షులు విజయ్‌తో పాటు ఎబిసి చర్చ్ ప్రెసిడెంట్ అమృతవల్లి, సిబిసి చర్చ్ కుమార్, పాస్టర్ పెలోషిప్, నాయకులు ప్రమోద్ కుమార్, సమియేలు, సుందరరావు, రుత్తల పెద్ద బుజ్జి, ఆడారి జర్నీ తదితరులు పాల్గొన్నారు.

# భీమిలి టీడీపీ రోడ్డుషోలో బాలకృష్ణ



భీమునిపట్నం : ఉగాది తెలుగువారికి ఎంతో ముఖ్యమైన పండుగ అని, అలాంటి ఉగాది రోజున భీమిలి ప్రజలని కలవడం తన అద ృష్టమని సినీ నటుడు బాలక ృష్ణ అన్నారు. శనివారం భీమిలి లో జరిగిన రోడ్ షోలో భారీ జన సందోహాన్ని ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. తెలుగుదేశం ప్రభుత్వం అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని అన్నారు. వృద్ధులకు పెన్షన్, ఆడపడుచులకు పసుపు కుంకుమ మొదలైన పథకాలు ప్రజల కోసం ప్రవేశపెట్టారని అన్నారు. చంద్రబాబు పెద్ద సంఖ్యలో పేద ప్రజలకు పక్కా ఇళ్లు కట్టిస్తున్నారని రాష్ట్రంలో ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇల్లు కట్టించే కార్యక్రమం పెద్ద ఎత్తున జరుగుతోంది అని వివరించారు. జగన్ ఫ్యాన్ తిరగాలంటే కేసీఆర్ స్విచ్ వేయాలని, మోడీ కరెంట్ అని విమర్శించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ముందుకు వెళ్ళాలన్నా, ప్రజలకు మరిన్ని మంచి ప్రయోజనాలు జరగాలన్నా, సైకిల్ గుర్తు పై ఓటు వేసి తెలుగుదేశం అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అవినీతి పరులకు అధికారం ఇస్తే రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తారని అన్నారు. భారీ సంఖ్య లో కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్న ఈ కార్యక్రమం జై బాలయ్య, జై తెలుగుదేశం నినాదాలతో మారు మ్రోగింది. అలాగే తగరపువలస లో కూడా రోడ్ షో నిర్వహించారు ఈ కార్యక్రమంలో విశాఖపట్నం పార్లమెంట్ అభ్యర్థి శ్రీభరత్, భీమిలి అసెంబ్లీ అభ్యర్థి సబ్బం హరి, మాజీ మంత్రి అప్ప ల నరసింహరాజు, మాజీ శాసనసభ్యులు కర్రి సీతారాం, భీమిలి టిడిపి డివిజన్ అధ్యక్షులు గంటా నూకంరాజు,తగరపువలస టిడిపి డివిజన్ అధ్యక్షులు కొప్ప ల రమేష్ పార్టీ నాయుకు లు కార్య కర్తలు పాల్గొన్నారు.

# శెట్టిబలిజలకు అండగా ఉంటా

## - వైసీపీ నార్త్ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు



విశాఖపట్నం : శెట్టిబలిజల సంక్షేమానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆ పార్టీ విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు అన్నారు. ఉగాది సందర్భంగా శనివారం నగరంలోని శెట్టిబలిజ కమ్యూనిటీ హాల్లో శెట్టిబలిజ సంక్షేమ సంఘం ఏర్పాటు చేసిన ఉగాది వేడుకల్లో ఆయన ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ మీలో ఒకడిగా, మీకు అండదండగా ఉంటానన్నారు. స్థానిక శెట్టిబలిజ సామాజికవర్గ సంక్షేమానికి నాదీ భాద్యతంటూ భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు కె.కె.రాజును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ స్టేట్ బీసీ సెల్ కార్యదర్శి రాయుడు శ్రీనివాస్, శెట్టిబలిజ సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడు గుత్తుల మాధవ్‌కుమార్ దాస్, కార్యదర్శి పిల్లి జయరాం, సంఘ నేతలు ప్రభాగౌడ్, రాయుడు శివరామకృష్ణ, గుత్తుల మధు, ఇతర నేతలు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# నగక పార్టీ కార్యాలయంలో వికారి నామ సంవత్సర ఉగాది వేడుకులు



విశాఖపట్నం : నగర పార్టీ కార్యాలయంలో శ్రీ వికారి నామ సంవత్సర ఉగాది వేడుకులు జరిగింది. నగర పార్టీ అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాసరావు పూజ కార్యక్రమం నిర్వాహించారు. ఈ కార్యక్రమానికి విశాఖ పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు కె.సత్య నారాయణ, విశాఖ పార్లమెంట్ అభ్యర్థి ఎం.వి.వి సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి చొక్కాల వెంకటరావు, పార్టీ సీనియర్ నాయకురాలు పీల ఉమారాణి, రాష్ట్ర అదనపు కార్యదర్శి రెడ్డి, మొల్లి అప్పారావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సతీష్, ఎ.పి.,టి.సి మాజీ చైర్మన్ కొయ్య ప్రసాద్ రెడ్డి, అనుబంధ విభాగం అధ్యక్షులు పిలా వెంకట లక్ష్మి, కె.రామన్న, కాళిదాస్ రెడ్డి, శ్రీనివాస్ (వాస్), రాధ, బోని శివరామ కృష్ణ, రాష్ట్ర అనుబంధ విభాగం సభ్యులు రాజ బాబు, తుళ్ళి చంద్రశేఖర్, నాని, గుంటూరు నరసిహంమూర్తి, కర్రి రామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది పురస్కారం స్వీకరించిన గంట్ల

## వైజాగ్ జర్నలిస్టులకు అంకితం



విశాఖపట్నం : జర్నలిజం-సేవా రంగంలో 3 రాష్ట్ర ప్రభుత్వం పురస్కారాలు, జాతీయ స్థాయిలో 5 కిలక అవార్డులు, విశాఖ జిల్లా అధికార యంత్రాంగం నుంచి 2011, 2016 పురస్కారాలు స్వీకరించిన వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబుకు మరో అరుదైన గౌరవం లభించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాలు మేరకు విశాఖ జిల్లా అధికార యంత్రాంగం శనివారం ఇక్కడ వుడా బాలల ప్రాంగ ణంలో వికారి నామ సంవత్సర ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కవులు, రచయితలను ఘనంగా సత్క రించారు. ఇందులో భాగంగానే సీనియర్ జర్నలిస్టు, వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీను బాబును ఉగాది పుర స్కారంతో సత్కరించి అభినందించారు.

ఈ కార్య్ర కమంలో జిల్లా కలెక్టర్ కె. భాస్కర్, జాయింట్ కలెక్టర్ సృజన, గ్రేటర్ కమినషర్ హరి నారాయనణ్, వుడా కార్యదర్శి శ్రీనివాస్ తదితర అధికారులు ఈ పుర స్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా గంట్ల శ్రీను బాబు మాట్లాడుతూ ఉగాది పురస్కారం అందజేసిన జిల్లా అధికార యంత్రాం గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ పురస్కారాన్ని విశాఖ జిల్లా జర్నలిస్టులకు అంకితం ఇస్తున్నట్లు అయన తెలిపారు. ఇప్పటి వరకు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో 27 అవార్డులు స్వీక రించడం జరిగిందని, తన సేవలను గుర్తించి నందుకు అయా సంస్థలకు ధన్యవాదాలు తెలియ జేస్తున్నామన్నారు. భవిష్యత్‌లో జర్నలిస్టుల సంక్షేమానికి శక్తివంచన లేకుండా తన వంతు సేవలు అందిస్తామన్నారు.

# దైవానుగ్రహంతో రాశులు అనుకూలిస్తాయి

## - బ్రహ్మశ్రీ కృష్ణ కిరణ్ శర్మ



విశాఖపట్నం : సూర్యాభాగ్ దరి రిజర్వ్ బ్యారెక్స్‌లో గల పాపాహోం ప్రాంగణంలో భారత్ వికాస్ పరిషత్ విశాఖ నగర శాఖ ఆధ్వర్యంలో వికారి నామ సంవత్సర ఉగాది పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించినాము. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాపాహోం అధ్యక్షులు పి.సత్య నారాయణ హాజరై జ్యోతిని వెలిగించి ఉగాది వికారి నామ సంవత్సర పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉగాది పంచాంగ శ్రవణం చేయటానికి విచ్చేసిన బ్రహ్మశ్రీ పూడిపెద్ది కృష్ణ కిరణ్ శర్మ ప్రసంగిస్తూ దైవానుగ్రహంతో రాశులు అనుకూలిస్తాయని వికారి నామ సంవత్సరం భగవంతుని అనుగ్రహం చేత సజావుగా సాగుతుందని తెలిపారు. పంచాంగ శ్రవణంతోనే వసంతోత్సవాలు ప్రారంభమై లోకకళ్యాణ కృతువులుగా విశ్వమంతటా శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి కళ్యాణాలు జరుగుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ భగవన్నామస్మరణ చేస్తూ తమ జీవితాలను సార్థకత చేసుకోవాల న్నారు. గౌరవ అతిథిగా బి.వి.పి. జాతీయ స్థాయి ఉపాధ్యక్షులు ఆర్.సి. జైన్ ప్రత్యేక ఆహ్వానితులుగా బి.వి.పి. దక్షిణ ప్రాంతీయ కార్యదర్శి ఎం.వి.వి.సత్యనారాయణ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాపాహోం కార్యదర్శి పి.వెంకటేశ్వరరావు, ప్రోగ్రామ్ కన్వీనర్ ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, బి.వి.పి. కోశాధికారి పేర్ల భాస్కర్, బి.వి.పి. సీనియర్ సభ్యులు డి.సూర్యప్రకాశరావు, వి.రాజ్యలక్ష్మి పాపాహోం బాలలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, గంటా శ్రీనివాసరావు సమక్షంలో టీడీపీలోకి చేరిన మాజీ ఎమ్మెల్యే, విశాఖ పార్లిమెంటరీ ఎన్నికల పర్యవేక్షకుడుతైనాల విజయ్ కుమార్

# నన్ను ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా



సిమెంట్ కార్మికులకి సాయం చేస్తోన్న ద్రోణంరాజు శ్రీనివాసరావు

విశాఖపట్నం : నన్ను ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా అని ద్రోణంరాజు అన్నారు. శనివారం ఉదయం 30వ వార్డు రాచపోలమ్మ గుడి గోకుల్ థియేటర్ నుండి నేరల్ కోనేరు, దేవాంగువీధి, కర్ణాలవీధి, అల్లిపురం, మార్కెట్‌వీధి,సాయంత్రం 27వ వార్డు కృష్ణా గార్డెన్స్ దుర్గమ్మగుడి నుండి భీమ్‌నగర్ తదితర ప్రాంతాలలో దక్షిణ నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి ద్రోణంరాజు శ్రీనివాసరావు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ద్రోణంరాజు మాట్లాడుతూ రెండు సార్లు నన్ను శాసన సభ్యుడిగా ఎన్నుకున్నారు. ఒక సారి టీడీపీ అభ్యర్థిని శాసనసభ్యుడిగా గెలిపించారు. మా ఇద్దరం చేసినటువంటి అభివృద్ధిని చూసి బేరీజువేసుకుని ఓటు వేయండని అన్నారు. నేను అధికారంలో ఉన్నా? లేకపోయినా? ఈ నియోజకవర్గం ప్రజలందరికీ ఎప్పుడూ కూడా అందుబాటులో ఉన్నానని మీ ప్రతి సమస్యను తెలుసుకున్నానని, అధికారంలో ఉన్నప్పుడు అక్కడికక్కడే సమస్యను పరిష్కరించేవాడినని అన్నారు. చారిత్రాత్మకమైనది దక్షిణ నియోజకవర్గం. స్వాతంత్ర్య సంగ్రామంలో మహాత్మాగాంధీ నడయాడిన ప్రాంతం అని గుర్తు చేశారు. నియోజకవర్గంపై నాకు ఒక అవగాహన ఉందని మరోసారి అవకాశం ఇవ్వండి నియోజకవర్గం అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు.

కార్యక్రమంలో వైసీపీ నాయకుడు కోలా గురువులు, 30వ వార్డు అధ్యక్షుడు మూలే రామిరెడ్డి, అప్పన్న, మాజీ కార్పొరేటర్లు, వార్డుల అధ్యక్షులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# గురుకుల ప్రవేశ పరీక్షల్లో

## విద్యార్థుల ప్రతిభ

రావికమతం : రాష్ట్ర వ్యాప్తంగా గత మార్చిలో నిర్వహించిన సాంఘిక సంక్షేమశాఖ, ఏపి గురుకుల పాఠశాలల ఉమ్మడి (ఎస్‌జిపిసెట్) ప్రవేశ పరీక్షా ఫలితాల్లో రావికమతం మండలం టి.అర్జాపురం క్లస్టర్ పరిధిలో విద్యార్థులు ప్రతిభ చూపారు. తొలి, మలి విడతలో విడుదలైన ఫలితాల్లో ఎనిమిది మంది విద్యార్థులు ఆయా గురుకుల పాఠశాలలో ప్రవేశానికి అర్హత సాధించారు. ఇదిలా ఉండగా సిఆర్‌పి గుంటూరు రామారావు గత వంద రోజులుగా 20 మంది నిరుపేద విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వడంతో పాటు పలుమార్లు నమూనా పరీక్షలపై అవగాహన కల్పించారు. తొలి విడతలో ఎన్.పద్మశ్రీ, వి.హర్షవర్ధన్, పి.రమేష్, ఎస్.రేవతి, ఎం.వర్షిణి, డి.ఉదయ్, వి.చరణ్, మలి జాబితాలో జి.దివ్య లక్ష్మిలకు సీటు లభించింది. ఆయా గురుకుల పాఠశాలలో 5వతరగతిలో ప్రవేశం పొందారు. ఈ సందర్భంగా ఎంఇఒ కె.అప్పారావు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ నాయకులు సిఆర్‌పి రామారావును అభినందించారు.

# వేళాపాళాలేని విద్యుత్ కోతలతో అవస్థలు

యలమంచిలి రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలు వేళాపాళా లేని విద్యుత్ కోతలతో తీవ్ర అవస్థలు పడుతున్నారు. పద్మనాభరాజుపేట, బయ్యవరం, పులపర్తి, లక్కవరం, పురుషోత్తపురం తదితర గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఎప్పుడు ఉంటుందో ఎప్పుడు పోతుందో తెలియడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇష్టానుసారంగా విద్యుత్ సరఫరాను నిలిపివేస్తుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు పరామర్శ

కొయ్యూరు : మండలంలోని కొత్తబంగారమ్మపేట(కొత్తూరు) అగ్ని ప్రమాద బాధితులను పాడేరు అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి గిడ్డి ఈశ్వరి పరామర్శించారు.

ఎన్నికల ప్రచారం ముగించుకొని రాత్రి 2 గంటల సమయంలో పాడేరు వెళుతుండగా విషయం తెలి యడంతో వెనక్కి వచ్చి బాధిత కుటుంబాలను పరామర్శించారు. వెంటనే కుటుంబానికి రూ.10వేలు వంతున తక్షణ ఆర్థిక సాయాన్ని అందజేశారు.అరకు వైసిపి ఎంపి అభ్యర్థి గొడ్డేటి మాధవి కొత్తూరు వెళ్లి బాధిత కుటుంబాలను పరామర్శించారు. పాడేరు బిజెపి అభ్యర్థి లోకుల గాంధీ తరపున ఆయన ప్రతినిధి మురళీకృష్ణ బాధిత కుటుంబాలను పరామర్శించి నిత్యవసర సరుకులను అందజేశారు.

# విజయభాను
## సంపాదకీయం

### అద్వానీ ఆవేదన

బీజేపీ స్థాపక దినోత్సవం సందర్భంగా పార్టీ యోధుడు అద్వానీ కార్యకర్తలకు రాసిన లేఖ చర్చానీయాంశమైంది. ఒకప్పుడు హిందుత్వ రాజకీయాలకు కేంద్ర బిందువుగా వెలిగిపోయిన అద్వానీ ఇప్పుడు భిన్నత్వం, ప్రజాస్వామ్యం గురించి కార్యకర్తలకు హితబోధ చేయడం ఆశ్చర్యకరమే. ఐదేండ్ల మోదీ పాలన నేపథ్యంలో ఒక సీనియర్ నాయకుడిగా కార్యకర్తలకు మన దేశ సంస్క ృ తి, ప్రజాస్వామ్యం, అసలైన జాతీయతావాదం గురించి దిశానిర్దేశం చేయడం ఊరట కలిగించేదే. కాకపోతే ఆయన మన దేశ సంస్క ృతి, భిన్నత్వాన్ని గౌరవించవలసిన ఆవశ్యకత, జాతీయత ముసుగులో నిరంకుశత్వం పడగవిప్పే ప్రమాదం గురించి ఆలస్యంగా తెలుసుకున్నారనిపిస్తున్నది. మొదట జనసంఘ్ ప్రయోగం ఆశించిన ఫలితాలు ఇవ్వకపోవడంతో, భారత పరిస్థితుల కు అనుగుణంగా లౌకిక ప్రజాస్వామ్య చట్రంలో భిన్నత్వాన్ని గౌరవించక తప్పదనే భావన జనసంఘ్ నాయకులలో ఏర్పడ్డది. ఎమర్జెన్సీ కాలంలో భిన్న ఆలోచనా ధోరణులు గల నాయకుల సాహచర్యం బీజేపీ నేతలకు లభించింది. ఈ క్రమంలో జనతా పార్టీలో భాగస్వాములు కావడం అందులో మళ్ళా ద్వంద్వ సభ్యత్వ వివాదం రావడంతో బీజేపీ స్థాపన జరిగింది. హిందుత్వను పూర్తిగా వదులుకోనప్పటికీ, రాజకీయ పార్టీ ఉదార స్వభావాన్ని కలిగిఉండాలనే గ్రహింపు వచ్చింది. కానీ రథయాత్ర చేపట్టడం ద్వారా మతవాద రాజకీయాలను పెంచింది అద్వానీయే. బీజేపీని హటాత్తుగా కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా మార్చిన తరువాత తనకు ప్రధాని పదవి దక్కడం ఖాయమని ఆయన భావించారు. కానీ అత్యున్నత పదవి ఏదీ దక్కక పోగా మతవాద రాజకీయాలను పెంచి పోషించితే ఫలితాలు ఎట్లా ఉంటాయో ఆయనకు ఇప్పుడు అనుభవంలోకి వచ్చింది. మోదీకి వ్యతిరేకంగానే అద్వానీ కార్యకర్తలకు ఈ లేఖ రాశారనేది స్పష్టం. మనతో విభేదించిన వారిని దేశ వ్యతిరేకులు అనడం జాతీయతావా దం కాదు. వ్యక్తిగతంగా, రాజకీయంగా పౌరుడి స్వేచ్ఛకు పార్టీ కట్టుబడి ఉన్నది... భిన్నత్వాన్ని, భావవ్యక్తీకరణ స్వేచ్ఛను గౌరవించడమే ప్రజాస్వామ్య అంతస్సారం. బీజేపీ ఏనాడూ తమతో విభేదించిన వారిని శత్రువులుగా చూడలేదు.. అని అద్వానీ లేఖలో పేర్కొన్నారు. మోదీని విమర్శిస్తే దేశ ద్రోహులే అన్నట్టుగా ప్రచారం అవుతున్న తరుణంలో అద్వానీ ఈ విధంగా రాశారు. గాంధీనగర్ ప్రజలతో తన అనుబంధాన్ని అద్వా నీ గుర్తు చేసుకున్నారు. 1991 నుంచి తాను ఆరుసార్లు ఇదే స్థానం నుంచి పోటీచేశానని లేఖ లో వివరించారు. మోదీ కాలం వచ్చిందని అద్వా నీ చాలా ఆలస్యంగా గ్రహించారు. ప్రధాని అభ్యర్థిగా మోదీ పేరు ఖరారు కాకుండా కొద్ది రోజులు అపగలిగారు. ఇరువరి మధ్య విభేదాలు తీవ్ర స్థాయికి చేరుకున్న తరువాత కూడా, సంఘ పరివార్‌పై నమ్మకంతో కావచ్చు, రాష్ట్రపతి పదవి వస్తుందని ఆశపడ్డారు. ఇప్పుడు అద్వానీ వయసు 91 ఏండ్లు. ఈ వయసులో అవకాశం ఇస్తే మరోసారి గాంధీనగర్ నుంచి పోటీ చేయాలని అద్వానీ వంటి సీనియర్ నాయకుడు తహతహలాడకూడదు. కాకపోతే తన సుదీర్ఘ రాజకీయ అనుభవాన్ని వివరిస్తూ, ఏవైనా పొరపాట్లు చేసి ఉంటే సమీక్షించుకొని, దేశ ప్రజలకు, కార్యకర్తలకు హితబోధ చేస్తే దానికి విలువ ఉంటుంది. పద్నాలుగేండ్ల వయసులో ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తగా చేరిన నాటి నుంచి తన సుదీర్ఘ ప్రయాణం ఆయనకు గుర్తుకు వస్తున్నది. తన రాజకీయ జీవితం ముగింపునకు వచ్చిందని ఆయనకు అర్థమైంది. ఈ ఆవేదన లేఖలో స్పష్టంగా కనిపిస్తున్నది. బీజేపీని కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం అనే స్థాయికి తీసుకువచ్చిన అద్వానీ ఏదో ఒక దశలో తాను ప్రధాని అవుతానని ఆశించారు. కానీ వాజపేయి తరువాత తనకు అవకా శం దక్కుతుందనే సరికి బీజేపీ తాను అనుసరించిన విధానాల మూలంగా అధికారం కోల్పోయింది. కాంగ్రెస్ పార్టీ రెండు పర్యాయాలు అధికారంలోకి వచ్చింది. ఈలోగా తెరవెనుక శక్తులు మోదీని నాయకుడిగా ఎంచుకున్నాయి. దీంతో ఆయనకు దేశ అత్యుతన్నత పదవి తీరని కోరికగానే మిగిలిపోయింది. దీనికి తోడు మోదీ ప్రాబల్యం పెరిగిన తరువాత అగ్రనేత అయిన తనను పక్కకు పెట్టిన తీరు కూడా ఆయనను కలిచివేసింది. పాత తరం నాయకులు వేరు. మోదీ తరహా వేరు. మోదీ స్థిరపడే కొద్దీ సీనియర్ నాయకులను ఇంటికి పంపిస్తారనేది ఊహించిందే. కొందరు పంపించే వరకు వేచి ఉన్నారు. మరికొందరు ముందే తెలిసి తప్పుకున్నారు. కారణాలు ఏమిటో కానీ హిందుత్వ రాజకీయాలలో గుర్తింపు పొంది న ఉమా భారతి ఏడాది కిందనే పోటీ చేయడం లేదని ప్రకటించారు. సుష్మా స్వరాజ్ మోదీ తెరమీదికి రావడానికి ముందే ప్రధాని అభ్యర్థిగా గుర్తింపు పొందిన సీనియర్ నాయకులలో ఒకరు. కానీ ఇప్పుడు అనారోగ్యం కారణంగా ఎన్నికలలో పోటీ చేయడం లేదని చాలా ముందే ప్రకటించారు. అరుణ్‌జైట్లీతో సహా చాలా మందికి ఏదో ఒక అనారోగ్యం ఉన్నది.

## ప్రచారాల్లో ముందుకు సాగుతున్న
# కాంగ్రెస్ పార్టీ నాయకులు



ములగాడ: ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా అమలు చేయాలంటే ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఏపీ విభజన చట్టంలోని హామీలన్నీ అమలు చేస్తామంటూ విశాఖ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు పేడాడ రమణి కుమారి పశ్చిమ నియోజకవర్గ శాసనసభ సభ్యులుగా కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్నపిరిగి భరత్ పారిశ్రామిక ప్రాంతం పరిధిలో గల 47 వ వార్డు గాజువాక డిపో ములగాడ మాజీ సైనికులకు కాలనీ శ్రీహరి పురం ప్రాంతాల్లో పర్యటించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఇంటింటా కరపత్రాలు పంచుతూ(ఎన్ వై ఏ వై) సంవత్సరానికి 72 వేల రూపాయలు కనీస ఆదాయం పథకం నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి కల్పన పొదుపు సంఘం మహిళలకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని ప్రతి నిరుపేదకు కనీస ఆదాయం హక్కుగా చేస్తామని ఎన్నికల ప్రచారంలో ఓటర్లకు హామీ ఇచ్చారు అదేవిధంగా ఎంపీ పేడాడ రమణకుమారి నీ గెలిపిస్తే విశాఖను కాలుష్య నివారణకు కృషి చేస్తానని విశాఖకు ఐటీ రంగంలో పెద్ద కంపెనీ పెట్టుబడులకు రాబడి తమని ఆమె అన్నారు రానున్న ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు హస్తం గుర్తు వేసి గెలిపించాలని కోరారు ఈ ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు రజియాబేగం నూకరాజు పెద్దడా అప్పారావు ఎర్రయ్య సురేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు 49వ అధ్యక్షులు మరియా దాస్ గతంలో మహిళలు లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# నగదు పంపిణీ చేస్తున్న వ్యక్తుల అరెస్ట్
## -2,85,170 రూపాయల స్వాధీనం



గాజువాక:ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ఓటర్లను ప్రలోభపెట్టేందుకు డబ్బులు పంపిణీ చేస్తున్న అయిదు గురు వ్యక్తులను ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం పట్టుకొని గాజువాక పోలీసులకు అప్ప గించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గాజువాక నియోజకవర్గం పరిధిలోని అక్కిరెడ్డి పాలెం, మింది, డైరీఫారం ప్రాంతాలలో ఇంటింటికి వెళ్లి డబ్బులు పంచుతున్నట్లు వచ్చిన విశ్వసనీయ సమాచారంతో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం వేరువేరుచోట్ల దాడిచేసి అయిదు గురు వ్యక్తులను పట్టుకొని వారి నుంచి 2,85,170 రూపాయలను స్వాధీనం చేసుకున్నారు.ఘటనపై గాజువాక పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తైనాల రాకతో ఉత్తర టిడిపి బలోపేతం



విశాఖపట్నం :వైసిపి విశాఖ పార్లమెంటరీ కన్వీనర్ , మాజీ ఎమ్మెల్యేతైనాల విజయ్ కుమార్ టిడిపి లో చేరడం ఆనందంగా ఉందని రాష్ట్ర మంత్రి ఉత్తర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావు అన్నారు. నరసింహ నగర్ లోని తెలుగుదేశం పార్టీ ఉత్తర నియోజకవర్గ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉత్తర నియోజకవర్గం లో పార్టీ బలపడేందుకు విజయ్ కుమార్ చేరిక దోహదపడుతుందన్నారు.

తైనాల విజయ్ కుమార్ మాట్లాడుతూ

ఇప్పుడున్న పరిస్థితుల్లో రాష్ట్రానికి చంద్రబాబే ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు..

కేంద్రాన్ని ఎదుర్కోవాలంటే చంద్రబాబు సరైన నాయకుడు అని పునరుద్ఘాటించారు. సమావేశంలో ఎమ్మెల్సీ డి రామారావు, టిడిపి నేత భరణ కాన రామారావు, తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కాశి విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

## సమయం

### 'వసంతాని'కో ఉగాది

ఎంతకాలం - నీ దెంతకాలం
ఉద్భవించావు - ఉత్సాహంగా,
ఉల్లాసముగ - ఉగాదిగా,
వికారి నామ సం॥రాన.
నన్ను బికారిగా చెయ్యొద్దు.
ఇంతకాలం అమ్మ కడుపు చీకట్లో! ఎంత దాగున్నావో!
బోసినవ్వు నవ్వుతూ, క్యేవ్, క్యేవ్ మంటూ వచ్చావు.
యవ్వన కాంతులు - విరభూయాలని,
యువతను - ఊరింతలు గొల్పాలని,
కొకిల్లా! .. గానము చెయ్యాలని,
నెమలిలా!... నాట్యం చెయ్యాలని
షడ్రుచులు తిన్పించాలని ...॥ఎంత॥
కనురెప్పపాటు కాలంలో కాలం కరిగిపోతుంది.
ఇంతదానికేనా!
వికారాలు - చకారాలు చెయ్యిక
అందరిని హాయిగొల్పి-శభాష్ అన్పించుకో!
ఓ వికారి నామ సం॥ ఉగాది.
నన్ను బికారిగా చెయ్యొద్దు.
నీ పచ్చని చిగురాలు -ఎండుటాకులుగా మారకముందే!
నీ తలుకులు - నీ మెరుగులు- నీ బిగువులు
ముడతలు -ముడతలుగా అంథవిహీనముగా కాక ముందే!
ఉదయించిన సూర్యుడు అస్తమించక ముందే!... ॥ఎంత॥
వసంతాల విహారాల కేళియని మిడ్చిపోకుమా!
విషాద ఛాయలను - మయమర్పించుమా!
నీ ఉన్ననాళ్లె నీ శోభ
తరువాత నీవెవరో! నేనవరో! అన్పించబోకుమా!
ఎన్ని వసంత ఉగాదులు చూశానో! తృప్తినివ్వలేదు.
నీవైనా!... సంతృప్తినివ్వుమా!
ఓ వికారి నామ సం॥ర ఉగాది ... ॥ఎంత॥

...కవితా రచన
యల్.సిద్ధూ

# పంచాంగం

మాసం : చైత్ర తిథి : విదియ ప.3.14; అశ్విని ఉ.8.15;
సా.వ.6.10ల 7.49.

**మేషం** : స్త్రీలకు పనివారలతో ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. క్రయ విక్రయ రంగాలలోని వారికి నూతన ఉత్సాహం కానవస్తుంది. కాంట్రాక్టర్లకు అధికమైన ఒత్తిడి తప్పదు. వాహన విషయంలో సంతృప్తి కానవస్తుంది. స్థిరాస్తి క్రయ విక్రయాలకు సంబంధించి ప్రముఖులతో సంప్రదింపులు జరుపుతారు. **వృషభం** : మీ కళత్ర మొండి వైఖరి, కుటుంబీకుల పట్టుదల మనశ్శాంతిని దూరం చేస్తాయి. ఇంటర్వ్యూలలో శ్రద్ధ వహించండి. విద్యార్థినులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండాలి. విద్యార్థులు ఉన్నత విద్యల కోసం విదేశాలు వెళ్లేందుకు మార్గం సుగమవుతుంది. ఇతరుల ఆంతరంగిక విషయాలలో తలదూర్చకండి. **మిధునం** : రావలసిన బకాయిల విషయంలో మెళుకువ అవసరం. సోదరీ, సోదరు లతో ఏకీభావం కుదరదు. ఐరన్, సిమెంట్, కలప రంగాలలో వారికి చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాలు వాయిదా పడటం మంచిదని గమనించండి. లీజు, ఏజెన్సీ, నూతన కాంట్రాక్టులు అనుకూలిస్తాయి. స్నేహ పరిచయాలు విస్త రిస్తాయి. **కర్కాటకం** : ఆహార వ్యవహారాలలో మెళు కువ వహించండి. ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. మీ యత్నాలకు సన్నిహితుల ప్రోత్సాహం, సహకారం అందిస్తారు. ఖర్చులకు సరిపడు ఆదాయం సమకూర్చుకుంటారు. **సింహం** : మీ ఆదాయానికి మించి ఖర్చులు అధికమవుతాయి. మీ సంతానం చదువుల్లో బాగా రాణిస్తారు. షేర్ మార్కెట్ రంగాల వారికి సామాన్యం. పండ్లు, పూలు, కూరగాయల వ్యాపారస్తులుకు లాభదాయకం.

# జనసంద్రం తరలిరాగా...

- బైక్ ర్యాలీలు, కోలాటాలు, తప్పెటగుళ్లు
- ఉత్తుంగ తరంగంలా కె.కె.రాజు ఎన్నికల ప్రచారం





అక్కయ్యపాలెం : ప్రత్యర్థి గుంట నక్క. ధైర్యంగా ఎదురు నిలిచి పోరాడే నైజం ఆయనకు ఏనాడూ లేదు. టీడీపీ అధినేత మాదిరే వెన్నుపోటు రాజకీయాలు ఈయనకీ వంటబట్టాయి. అడ్డగోలుగా సంపాదించిన సొమ్ముతో నాయకుల్ని, ఓటర్లు కొనడమే ఈయన పని.ఇలాంటి రాజకీయాలు ఇక చెల్లబోవంటూ వైఎస్సార్ సీపీ విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు టీడీపీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావును సవాల్ చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శనివారం సాయంత్రం 12వ వార్డులోని 80 అడుగుల రోడ్డు నుంచి పాదయాత్ర, రోడ్ షో ప్రారంభించారు. తొలుత పార్టీ కార్యాలయం వద్ద నుంచి ప్రారంభమైన భారీ బైక్, కార్ల ర్యాలీని ప్రారంభించారు. అనంతరం నేరుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

ఇంటింటికీ తిరిగి పార్టీ మేనిఫెస్టో, నవరత్నాలను ప్రచారం చేశారు. జగనన్న పాలనలో ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలందుతాయని భరోసానిచ్చారు.

గుంట నక్క రాజకీయాలు చేస్తున్న గంటా శ్రీనివాసరావుకు రానున్న ఎన్నికల్లో చావుదెబ్బ తప్పదని హెచ్చరించారు. ప్రజలంతా వైఎస్సార్ సీపీ వెంటే ఉన్నారని, తమ విజయం ఎప్పుడో ఖరారయిపోయిందని ధీమా వ్యక్తం చేశారు.

భారీ సంఖ్యలో బైక్ ర్యాలీ, తప్పెటగుళ్లు, కోలాటాలు, బాణాసంచాలతో ప్రచారాన్ని హోరెత్తించారు.

ఎక్కడికి వెళ్తే అక్కడ ప్రజలు జై జగన్.. జైజై జగన్.. రావాలి జగన్..కావాలి జగన్.. కేకేఆర్ జిందాబాద్ అంటూ నినదించారు. 12వ వార్డు లోని మహరాణిపార్లర్ 80 అడుగుల రోడ్డు నుంచి ప్రారంభమైన రోడ్ షో చిన్నూరు, లలితానగర్, శంకరమఠం మీదుగా కొనసాగింది. ఈ ప్రచారంలో కె.కె.రాజు వెంట స్థానిక వార్డు అధ్యక్షుడు ముత్యం సూర్యారావు, పార్టీ నాయకుడు పోతు సత్యనారాయణ, ముత్యం సుధ, బాణాల శ్రీనివాస్, రమ్యశ్రీ, గండ్రెడ్డి ఉగాది, రాము, రవిబాబు, రేష్మ, అమ్మాజీ, బాబ్‌జాన్, రాంబాబు, బ్రహ్మాజీ, ఎర్రయ్యనా యుడు, స్థానిక నాయకులు, పార్టీ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మళ్ల ప్రచార హోరుతో టిడిపికి ముచ్చెమటలు



ములగాడ: వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు మేలు ఎంతో జరుగుతుంది మళ్ళ విజయప్రసాద్ అన్నారు ఇందులో భాగంగా జీవీఎంసీ 45 వార్డు పరిధిలోగల కాకర్ల లోవా క్రాంతి నగర్ త్రినాధ్ పురం కొండవాలు ప్రాంతాల్లో ప్రచార కార్యక్రమాన్ని వైఎస్ఆర్ సీపీ నాయకులు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు డాక్టర్ మళ్ల విజయప్రసాద్ ప్రచారంలో పాల్గొని ముందుగా దారి పొడుగునా మహిళలు మళ్ల విజయప్రసాద్ దారి పొడుగునా మహిళలు మళ్ల విజయప్రసాద్ కు హారతులిస్తూ పూలమాలలు వేశారు అనంతరం ఇంటింట జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలు గురించి వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు ప్రచారంలో ఆయన మాట్లాడుతూ రాజన్న పాలన రావాలంటే రానున్న ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని అవినీతి ప్రభుత్వానికి అడ్డుకట్ట వేసే విధంగా ప్రజలు పోరాడుతున్నారని రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి సరైన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని ఇప్పటివరకు కు ఒక రూపాయి కూడా ఆశించకుండా ప్రజల యొక్క సమస్యలను పరిష్కరిస్తూ నీతిగా న్యాయంగా పరిపాలన చేశామని అదే పాలన మళ్లీ రావాలంటే శాసనసభ సభ్యులు కాకుండా మీ కుటుంబంలో ఒక సభ్యునిగా రానున్న సార్వత్రిక ఎన్నికలలో మీ అమూల్యమైన ఓటు ముద్రను ఫ్యాన్ గుర్తు పై వేసి అఖండ మెజార్టీతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని నుండి విజయంలో తీసుకురావాలని ఇది చూసి తెలుగుదేశం పార్టీకి ముచ్చెమటలు పట్టి ఇస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకుల 49 వార్డు అధ్యక్షులు పిలక రామ్మోహన్ రెడ్డి బల్లలక్ష్మణ్ రావు కొల్లి నూకరెడ్డి మళ్ల ధనాలత బద్రినాధ్ గేదెల రమణ అధికశాతంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 Minimum 7 days విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2560004

ప్లాట్లు అమ్మకంనకు గలవు
సబ్బవరం మండలంలో ఆరిపాక మెయిన్‌రోడ్డులో 22 సెంట్లు, 190 చ॥గ॥, 173 చ॥గ॥ ఇల్లు వుడా ప్లాట్లు మరియు పంచాయితీ ప్లాట్లు అమ్మకంనకు కలవు.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 9866955823; 8247641310

## టీడీపీ నేతలు వైసీపీలో చేరిక



వైసిపిలో చేరిన టిడిపి నాయకులు

రోలుగుంట : చోడవరం వైసిపి అభ్యర్థి కరణం ధర్మశ్రీ ఆధ్వర్యంలో మండలంలోని అడ్డసరం పంచాయతీ లకళ్యాణ కొత్తూరు గ్రామానికి చెందిన పది మంది తెలుగుదేశం పార్టీ నాయకులు వైసిపిలో చేరారు. తంగేడు సన్యాసి సంగటి తాత బాబు, తంగేటి సత్తిబాబు, తంగేటి శ్రీనులను ధర్మశ్రీ కండువాకప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ధర్మశ్రీ మాట్లాడుతూ పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ నాయకులు కృష్ణ, రామునాయుడు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రచారంలో పాల్గొన్న ప్రగడ అన్నపూర్ణ



యలమంచిలి : యలమంచిలి అసెంబ్లీ అభ్యర్థిలలో 12 మంది పోటీలలో నిల్వగా ఇందిలో 3 ప్రధాన పార్టీలు హోరా హోరిగా ప్రచారం కోనసాగిస్తుండగా 4వ వ్యక్తిగా మహిళ స్వతంత్ర అభ్యర్థి ప్రగడ ఆన్నపూర్ణ నాలుగు మండలలో తనదైన సైలిలో ప్రచారం కొన సాగిస్తున్నారు. ఇందిలో బాగంగా ఏటికొప్పాక గ్రామంలో తన కుటుంబ సభ్యలతో ఇంటింటి ప్రచారం కొనసాగిస్తు షిప్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

# వైసీపీ నుండి టీడీపీలోకి భారీగా చేరికలు



పరవాడ: పరవాడమండలము తిక్కవానిపాలెంగ్రామానికిచెందిన ఎనభై మంది వైసిపికార్యకర్తలు శనివారము మండల తెలుగుదేశము పార్టి కార్యాలయంలో టిడిపిలోచేరారు. వీరికి టిడిపి ఎమ్మల్యే అభ్యర్థి బండారుసత్యనారాయణమూర్తి,మాజీ శాసనసభ్యులుగండిబాబ్జి కండువాలుకప్పి పార్టిలోకి అహ్వానించారు. అనంతరము బండారుమాట్లడుతూ మరలా తెలుగు దేశము పార్టిఅదికారములోరావడము తథ్యమని అన్నారు. రాష్టఅభివృద్ది ఒక్క తెలుగుదేశముపార్టితోనే సాద్యపడు తుందని ఈసందర్బంగా ఆయన అన్నారు. మాజీ శాసనసభ్యులు గండిబాబ్జి మాట్లడుతూ తెలుగుదేశముపార్టిఅద్వర్యంలో పెందుర్తి నియోజక వర్గము అంతా అభివృద్దివైపు నడిచిందనిఅన్నారు. కార్యకర్తలు అందరూకష్టించిపనిచేసి పెందుర్తిటిడిపిఅభ్యర్ది బండారు సత్యనారాయణమూర్తిని అత్యదిక మెజార్టితో గెలిపించికుని చంద్రబాబునాయుడుకి బహుమతిగా అందజేస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపిమాసవరపు అప్పలనాయుడు, జెడ్పిటిసి సభ్యులు పైలజగన్నాదరావు, చింతకాయల ముత్యాలు, కన్నూరు వెంకటరమణ, బొండా సన్నిదేముడు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌ఎస్ఎస్ సంఘ సేవకుల ర్యాలీ



రోలుగుంట : ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులు ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ కాషాద ధ్వజాలు పట్టుకొని రోలుగుంట గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. భారత మాతాకీ జై, వికారి నామ సంవత్సర శుభాకాంక్షలు అంటూ నినాదాలు చేశారు. ఉగాది పచ్చడి వితరణ చేశారు. గణేష్‌స్వామిజీ జెండా ఊపి ఊరేగింపు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రుత్తల శివ, ఎం.యశ్వంత్, ఎ.గంగాధర్ స్వయం సేవకులు పాల్గొన్నారు.

# అప్పన్న ఆలయంలో ఘనంగా ఉగాది ఉత్సవాలు

## వైభవంగా అప్పన్న పెళ్లిరాట ఉడుపు కార్యక్రమం



సింహాచలం : శ్రీ వరాహలక్ష్మీ నార సింహస్వామి (అప్పన్న) వారి అలయంలో శ్రీ వికారినామ నూతనసంవత్సర ఉగాది ఉత్స వాలు స్వామి ఆలయంలో ఘణంగా జరిగాయి. ఉగాది నాడు ఉదయం స్వామీవారికి విశేష అర్చన ఉగాది పచ్చడి నివేదన మంగళ శాసనములు అనంతరం భక్తులకు స్వామివారి ఉగాది పచ్చడి భక్తులకు పంపిణీ చేశారు. సాయంత్రం ప్రధాన అర్చకుని చే పంచాంగ పఠనం మరియు అప్పన్న వార్షిక కళ్యాణోత్సవంలో మొదటి కార్యక్రమం స్వామివారి పెళ్లిరాట ఉడుపు భారీ భక్తజన సందోహం మరియు ముత్తదువులుచే పెళ్లి ఉడుపురాట కార్య క్రమం వైభవంగా నిర్వహించారు. వాతావరణం అను కూలించక పోవడంతో శ్రీ సూర్యనారాయణుని సూర్యకిరణాలు స్వామివారిని తాకలేదు. సాయంత్రం 5 గం లకు శ్రీ తెన్నేటి శ్రీనివాస శర్మ గారిచే నాతనసంవత్సర పంచాంగ పఠనం మరియు సత్కారములు దాతలకు విశిష్ట సేవాపురష్కరములు చేశారు. అనంతరం స్వామివారి గ్రామ తిరువీది మొదలగు ఉత్సవములు వైభవోపేతంగా జరిపారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున భక్తులు పాల్గొని తన్మయత్వానికి లోనయ్యారు.

# చంద్రబాబు గుండెల్లో దడ పుట్టిస్తున్న జగన్



అనకాపల్లి : వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీకి వచ్చిన ప్రజాదరణ తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడు గుండెల్లోన దడ పుట్టిస్తుందని పార్లమెంట్ నియోజవర్గం అభ్యర్థి డాక్టర్ సత్యవతి అన్నారు. కశింకోట, ఎదురుపర్తి తదితర గ్రామాల్లో శుక్రవారం రాత్రి జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆమె ప్రసంగించారు పార్లమెంట్ నియోజవర్గ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోవర్గాలలో తనతోపాటు ఎమ్మెల్యే అభ్యర్దులు ఘనవిజయం సాదిస్తారని చెప్పడానికి వస్తున్న ఆదరాభిమానానే నిదర్శనమన్నారు. జగన్మోహన్‌రెడ్డిని ముఖ్య మంత్రిని చేయాలని ప్రజలు ఒక నిర్ణయానికి వచ్చారన్నారు. కార్యకర్తలు, అభిమానులు, వారం రోజల పాటు మరింత శ్రద్ధ తీసుకుని మరింత మెజార్టీ సాదించేలా కృషి చేయాలన్నారు. మాయ మాటలో మోసగించి మల్లీ అదికారం లోకి వచ్చేందుకు చంద్రబాబు కుయ్యి త్తులు పన్నుతున్నారని అటువంటి కుట్రలు కుతం త్రాలను తిప్పికొట్టాలని సూచించారు. కార్యకర్తలు జోలికి వస్తే సహించేది లేదని హెచ్చరించారు. కార్యకర్తలు అభిమానులకు అండగా నిలుస్తామని బరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో గుడివాడ అమర్ నాద్, దాడి రత్నాకర్, వైసీపీనేత మళ్ల బుల్లిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# అధికారంలోకి వచ్చిన 6 నెలల్లో పాత్రికేయులకు ఇల్లులు



అనకాపల్లి : వైసీపీ అధికారం చేపట్టి జగన్ సీఎం అయిన 6 నెలల్లో అనకాపల్లి పాత్రికేయులకు ఇళ్లస్థలాలు కేటాయిస్తామని వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు శ్రీ దాడి రత్నాకర్, అసెంబ్లీ అభ్యర్థి గుడివాడ అమనాధ్ లు హామీ ఇచ్చారు. శుక్రవారం నిర్వహించిన అనకాపల్లి పాత్రికేయుల ఆత్మీయ సమావేశంలో వారు మాట్లాడారు. ఎక్కడాలేని విధముగా అనకాపల్లిలో పాత్రికయులకు కేటాయించిన ఇళ్లస్థలాల భూమినికూడా కబ్జా చేసేందుకు ఇక్కడి ప్రజాప్రతినిధి ప్రయత్నించడం దురదుష్టకరమన్నారు. ఈ ఐదేళ్లలో పలుమార్లు మీకు స్థలాలు ఇస్తామని చెప్పి కాలం వెళ్లదీసి ప్రజలను మోసం చేసినట్లే మిమ్మల్నీ మోసగించడం అన్యాయమన్నారు. సమాజంలో లోటుపాట్లను, ప్రజల కష్టాలను వెలికితీసి వాటిని చాటిచెప్పే పరిస్కారం క ృషిచేసే మిమ్మల్ని మభ్యపెట్టిన ఈ ప్రజాప్రతినిధి, ప్రజల సమస్యలను ఏమి పట్టించుకుంటాడో మీరు ఆలోచన చేయాలన్నారు. మేము ఇచ్చిన మాటకు కష్టమైన, నష్టమైనా కట్టుబడి ఉంటామన్నారు. ఇళ్లస్థలాల కేటాయింపులో అనకాపల్లి పాత్రికేయులకు మా మద్దతు ఉంటుందని బీసీ సంఘ నాయకులు ఆర్.క ృష్ణయ్య అన్నారు. అంతకముందు 15 ఏళ్లుగా ఇళ్లస్థలాల కోసం ప్రయత్నిస్తున్న మాకు న్యాయం జరగలేదని పలువురు పాత్రికేయులు వివరించారు. ఈ సమావేశంలో డాక్టర్ కె.విష్ణుమూర్తి, వైసీపీ పట్టణ, అధ్యక్ష, కార్యదర్శులు మందపాటి జానకిరామరాజు, సూరిశెట్టి రమణ అప్పారావు, పాత్రికేయులు పాల్గొన్నారు.

# జనసేన,బీఎస్పీల కలయిక చారిత్రాత్మకం



గాజువాక : బహుజన సమాజ్ పార్టీ, జనసేన పార్టీలు కలిసి పనిచేయడం ఒక చారిత్రాత్మిక ఘట్టమని జనసేన పార్టీ ఉత్తరాంధ్ర సమన్వయకర్త టి.శివశంకర్ అన్నారు.శనివారం చినగంట్యాడలోని ఓ ప్రయివేటు హోటల్లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా బిఎస్పి,జనసేన రాష్ట్ర నాయకులు బోను కృష్ణ,టి.శివశంకర్ లు పాల్గొన్నారు.తొలుత అంబేద్కర్, పూలే చిత్రపటాలకు నివాళులు అర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ దేశ,రాష్ట్ర భవిష్యత్ నిర్ణయించేదిగా ఈ ఎన్నికలు జరుగుతున్నాయని అన్నారు.

ఈ ఎన్నిక లలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా రాజ్యాధికారానికి దూరంగా ఉన్న వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా జనసేన, బీఎస్పీ, వామపక్షాల కలయిక జరిగిందని అందువల్ల దళిత బహుజనులంతా జనసేన కూటమి తరపున నిలిచిన అభ్యర్థులకు ఓటువేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన,బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కోసం చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి


## సిబిఎన్ ఆర్మీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ముమ్మారెడ్డి వెంకటేశ్వర్లు



ప్రచారం నిర్వహిస్తున్న సిబిఎన్ ఆర్మీ

గొలుగొండ : అభివృద్ధి కోసం చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని నర్సీపట్నం నియోజకవర్గ సిబిఎన్ ఆర్మీ ఇన్‌చార్జ్ ముమ్మారెడ్డి వెంకటేశ్వర్లు(బుజ్జి) కోరారు. శనివారం తెలుగుదేశం పార్టీని గెలిపించాలంటూ సిబిఎన్ ఆర్మీ ఇన్‌చార్జ్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గొలుగొండ మండలం చీడికాడ నాగాపురం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వెంక టేశ్వర్లు మాట్లాడుతూ ఆర్థిక లోటు ఉన్న, కేంద్రం ప్రోత్సాహం లేకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్న అనుభవం ఉన్న నాయకుడు చంద్రబాబు ఒక్కరే నన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడును మరొక్కసారి ముఖ్య మంత్రిని చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ నెల 11న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి చింతకాయల అయ్యన్న పాత్రుడు, అనకాపల్లి ఎంపి అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొలగాని రామారావు, సిబిఎన్ ఆర్మీ సభ్యులు ప్రసాద్, మల్లిబాబు, కృష్ణ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బాదంతో అధిక బరువుకు చెక్



డాబాగార్డెన్స్ : బాదం పప్పు ప్రతి రోజూ తినడం వల్ల అధిక బరువుకు చెక్ పెట్టవచ్చుని, తద్వారా అనేక రోగాల నుంచి విముక్తి పొందవచ్చని ఆహార నిపుణురాలు రితికా సమద్దార్ తెలిపారు. ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. గుండె వ్యాధులు, డయాబెటిక్, తదితర సమస్యలకు ప్రధాన కారణం అధిక బరువేనని పేర్కొన్నారు. ప్రతి రోజూ బాదం గింజలు తినడం ద్వారా గుండె పోటు వచ్చే సమస్య చాలా వరకు తగ్గుతుందన్నారు. ప్రస్తుతం ప్రపంచం చాలా వేగంగా పరిగెడుతోందని తెలిపారు. తమ లక్ష్యాలను చేరుకోవడానికి మెదళ్లకు పదును పెడుతూ ఉన్నారన్నారు. ఉన్న వారందరిలో గొప్పగా వెలిగిపోవడానికి.. తమ పరిధిలను దాటుతూ కలలు, విజయాల వెనుక పడుతున్నారని పేర్కొన్నారు. ఈ పోటీ యుగంలో విరామం లేకుండా పని చేస్తూ ఉండటంతో వారు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడం లేదన్నారు. ఈ నేపథ్యంలో ప్రజల ఆరోగ్య శైలిని, ఆరోగ్య జీవన విధానాన్ని పెంపొందించడానికి ఐక్యరాజ్య సమితి ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుతోందన్నారు. బాదంతో అనేక అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టవచ్చన్నారు. బాదం పొట్టలో కొవ్వు పేరుకుపోకుండా చేస్తుందని పేర్కొన్నారు. ఎల్‌డీఎల్ కొలెస్ట్రాల్ గణనీయంగా పెరిగడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం కలుగుతోందని తెలిపారు. పొట్ట చుట్టూ పేరుకుపోయిన కొవ్వు వల్ల గుండె జబ్బులు, డయాబెటిక్, బ్లడ్ ప్రెషర్ తదితర వ్యాధులు వస్తాయన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ ఆహారంలో తప్పనిసరిగా బాదం ఉండేటట్టు చూసుకోవాలన్నారు. ఆహార నిపుణురాలు మాధురి రుయా మాట్లాడుతూ పోషకాహారం, శారీరక వ్యాయామం అనేవి నాణేనికి ఉన్న బొమ్మా బొరుసు లాంటివని తెలిపారు. రోజూ 20 నిమిషాల వ్యాయామం లేదా వారానికి రెండు లేదా మూడు సార్లు కనీసం 40 నుంచి 60 నిమిషాల వ్యాయామం అవసరమన్నారు. ఎస్కలేటర్స్ ఎక్కే బదులు మెట్లు ఎక్కడం ద్వారా ఉపయోగం ఉంటుందని తెలిపారు. ప్రోటీన్లు, విటమిన్లు, మిన రల్స్ కలిగిన పండ్లు, తాజా ఆకు కూరలు, పప్పు ధాన్యాలు తీసుకోవాలని సూచించారు. ఆకలిని తీర్చుకోవడానికి జంక్ ఫుడ్స్ బదులు బాదంతో కూడిన స్నాక్స్‌ను తీసుకోవాలన్నారు. చేసే ప్రతి పనిలో ఇది నా సమయం అనుకొని ఆరోగ్య సంరక్షణకు తగిన సమయం కేటాయిం చుకోవాలని పేర్కొన్నారు. ప్రముఖ నటి ప్రియాంక చోప్రా తల్లి మధు చోప్రా మాట్లాడుతూ ఒక మహిళగా, తల్లిగా కుటుంబ అవసరాలకు తగినట్లు నడుచుకోవాలన్నారు. ఏ మహిళకైనా ఆరోగ్య కరమైన ఆహార నియమావళిని పాటించడం అంటే శక్తి సామర్థ్యాలను పెంపొందించడమే కాదని, బరువును నియంత్రించడంలో తోడ్పడాలన్నారు. పోషకాహారం కోసం విటమిన్స్, మినరల్స్ ఎక్కువగా ఉన్న మెనూను ఎంచుకోవాలని పేర్కొన్నారు. పీచు పదార్థం, కాల్షియం, ప్రోటీన్లు, మెగ్నీషియం, విటమిన్ ఈ అధికంగా ఉన్న బాదం పప్పులను తినడం ద్వారా ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయన్నారు. భోజనం చేసేటప్పుడు చిన్న ప్లేటులో ఆహారం వేసుకుంటే ఎక్కువగా కనిపిస్తోందన్నారు. తద్వారా చాలా తక్కువ ఆహారం తినడానికి వీలుంటుందన్నారు. తక్కువ ఆహారం రోజుకు నాలుగు ఐదు సార్లు తినడం ద్వారా ఆరోగ్య సమస్యలు తలెత్తవని ఆరోగ్య నిపుణురాలు అంజలీ డాంగే తెలిపారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆరోగ్యకరమైన ఆహారాన్ని తినడం, చిన్న చిన్న వ్యాయామాలు చేయడం నేర్చుకోవాలని కోరారు.

# పారిశ్రామిక ప్రాంతంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాలు



ములగాడ : భారతీయ జనతాపార్టీ ఆవిర్భవించి ఇప్పటికి 37 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జీవీఎంసీ 47 వ వార్డు పరిధిలో గల గాజువాక డిపో దగ్గర శనివారం ఉదయం భారతీయ జనతా పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ పొలిమేర శ్రీనువాసురావు ఆధ్వర్యంలో ఆవిర్భ దినోత్సవాలు ఘనంగా జరుపుకున్నారు ముందుగా పార్టీ జెండాను శ్రీనివాసరావు చేతుల మీదగా ఎగరవేసి మోదీ మోదీ నినాదాలు చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి ఒక పేద వాడికి అన్ని సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని ప్రజల మనసుల్లో గుర్తుండిపోయే పార్టీ భారతీయ జనతా పార్టీగా నరేంద్ర మోడీ తీర్చిదిద్దారని పార్టీ బలోపేతానికి పార్టీకి ఒక సైనికుల్లా ముందుకు నడిపిస్తారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలోకోకిలాడా విజయబాబు జిల్లా ఎస్సీ మోర్చి నాగమణి పి హరిత కె రాజు సుబ్రహ్మణ్యం బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## వజ్రకవచధారిగా దర్శనమిచ్చిన శ్రీ బలిగిరి ప్రసన్న వెంకటేశ్వర స్వామి

విశాఖపట్నం: అల్లిపురం వెంకటేశ్వరమెట్టపై వేంచేసియున్న దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ బలిగిరి ప్రసన్న వెంకటేశ్వరస్వామి వారి దేవాలయంలో వికారినామ సంవత్సర ఉగాది వసంతోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీ బలిగిరి ప్రసన్న వేంకటేశ్వర స్వామివారు భక్తులకు వజ్రకవచధారిగా దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు ఉగాది సందర్భంగా ప్రత్యేక పూజలు, సహస్ర నామార్చనలు, అష్టోత్తరములు నిర్వహించి దూప, దీప, నైవేద్యములతోపాటు శ్రీ స్వామివారికి మంత్ర పుష్పములు సమర్పించారు. 20 వేలమందికి పైగా భక్తులు పాల్గొని వజ్రకవచధారిగా దర్శనమిచ్చిన శ్రీ బలిగిరి ప్రసన్న వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదమును స్వీకరించారు. దేవాలయ ప్రాంగణంలో పంచాంగ శ్రవణం కూడా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీధర్, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, ఆలయ సిబ్బంది, స్థానికులు పరిసర ప్రాంతవాసులు



అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. ఆలయ సన్నిధిలో నారాయణ సేవ కూడా నిర్వహించినాము.

## హెచ్ పి సి ఎల్ లో అగ్నిప్రమాదం

### మంటలను అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బంది



ములగాడ: హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థలో శనివారం సాయంత్రం ఎం ఎస్ బ్లాక్ నందు హైడ్రోజన్ కంప్రెసర్ నుండి గ్యాస్ పైపు లీక్ అవడంతో ఒక్కసారిగా పెద్ద శబ్దం అం మంటలు ఎగిసిపడడంతో చుట్టుపక్కల పనిచేస్తున్న కార్మికులు పరుగులు తీశారు సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు ఈ ప్రమాదంలో ఎం ఎస్ బ్లాక్ లో పనిచేయు పర్మినెంట్ కార్మికులు ముగ్గురుకు గాయాలు కావడంతో వారిని హెచ్పీసీఎల్ డిస్పెన్సరీకి తరలించి ప్రథమ చికిత్స అందించారు అనంతరం గాయాలైన కార్మికులను నగరం ఆసుపత్రికి తరలించారు ఈ శబ్దం విన్న చుట్టుపక్కల ప్రాంతవాసులు అందరూ బయటకు వచ్చి భయభ్రాంతులకు గురయ్యారు అనంతరం మంటలను అదుపు రావడంతో కార్మికులు స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

### ఉడా చిల్డ్రన్స్ ఎరీనాలో

## ఘనంగా ఉగాది వేడుకలు



విశాఖపట్నం: ఘనంగా ఉగాది వేడుకలు వికారి నామ సంవత్సర ఉగాది వేడుకలు శనివారం స్థానిక ఉడా చిల్డ్రన్స్ ఎరీనాలో జిల్లా యంత్రాంగం తరఫున నిర్వహించిన కార్యక్రమం ఘనంగా జరిగింది. జిల్లా కలెక్టర్ కే. భాస్కర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించారు. ప్రవచన కళానిధి విద్వాన్ శ్రీ మాన్ తిరుమల పెద్దింటి నరసింహాచార్యులు పంచాంగ శ్రవణం గావించి ఈ సంవత్సరం ఫలాలను చక్కగా వివరించారు. అనంతరం కవి సమ్మేళనం లో భాగంగా సహృదయ సాహితి సభ్యులు ఎల్ ఆర్ స్వామీ, భాగవతుల కృష్ణారావు , శేఖరమంత్రి ప్రభాకర్ , డాక్టర్ కే జి వేణు ,జీకే సుబ్రహ్మణ్యం, శ్రీమతి నిర్మల దేవి పాల్గొని తెలుగు నూతన సంవత్సర ఉగాదిని ఆహ్వానిస్తూ కవితలను చదివి అందరినీ అలరించారు. జిల్లా కలెక్టర్ కె భాస్కర్ మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం తరఫునప్రతి ఒక్కరికి శ్రీ వికారి నామ సంవత్సరంఉగాది శుభాకాంక్షలు తెలియ జేస్తున్నాను అన్నారు. సాధారణ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా అధికారులు ,సిబ్బంది ఎన్నికల విధుల్లో ఉన్నందున ఉగాది వేడుకలను చిన్నగా చేయడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం ప్రజలు సుఖ సంతోషాలతో ను, చక్కని ఆయురారోగ్యాలతో ను, అభివృద్ధిలోనూ కలిసికట్టుగా ముందుకు సాగాలని కోరుకుంటున్నానన్నారు.

ఉగాది వేడుకలలో విద్యార్థినిలు సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా ఆహుతులను అల రించారు. జాయింట్ కలెక్టర్ శ్రీమతి జి సృజన, జీవీఎంసీ కమిషనర్ హరి నారాయణన్, వి ఎం ఆర్ డి ఎ సెక్రటరీ శ్రీనివాస్ , సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ వి .మణి రామ్ , మహిళ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ అధికారి పీ సునంద ,మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### జనసేన కోసం...

## ఖండాంతరాలు దాటి కాకినాడలో ప్రచారం



కాకినాడ: ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణగా పిలువబడి నప్పుడే రాష్ట్రంలో నిజమైన అభివృద్ధి జరుగుతుందని నమ్మిన వ్యక్తి పవన్ కళ్యాణ్ ఆశయాలు,సిద్దాంతాలు నచ్చి ఖండాంతరాలు దాటి కాకినాడ చేరి కాకినాడ జనసేన పార్టీ తరుపున ప్రచారం చేస్తున్నారు.కాకినాడకు చెందిన ప్రసన్న ,ఆనంద్ అనే స్నేహితులు లండన్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తూ అక్కడే నివాసం ఉంటున్నారు.అయితే ఎన్నికల వేళ తమవంతుగా జనసేన తరుపున ప్రచారం చేయాలనే ఉద్దేశంతో కాకినడ కు చేరుకున్నారు. మరో యువకుడు బెంగుళూరు నుంచి కాకినాడలో జనసేన పార్టీ విజయానికి కృషి చేస్తున్నారు. ఎన్నికల్లో జనసేన పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థి ఎవరో తమకు తెలియక పోయినా తమకు వారితో పరిచయం లేక పోయినప్పటికీ ...పవన్ కళ్యాణ్ పార్టీ విజయపథంలో సాగాలని పోటీ చేసే అభ్యర్థులను వెతుకొంటూ రావడం విశేషం. కేజీ నుంచి పీజీ వరకు విద్యను అందించేందుకు పవన్ కళ్యాణ్ రూపొందించిన మేనిఫెస్టో అద్భుతం అన్నారు. అంతే కాకుండా ప్రజలందరికీ వైద్యం అందుబాటులోకి తేవడం చాలా గొప్ప విషయమన్నారు. పవన్ కళ్యాణ్ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మార్పు తప్పకుండా వస్తుంది అన్నారు. అందుకు యువత నడుం బిగించాలని పిలుపునిచ్చారు. కాకినాడ జనసేన పార్టీ అభ్యర్థి ముత్తా శశిధర్‌కు, పార్లమెంట్ అభ్యర్థి జ్యోతుల వెంకటేశ్వరరావుకు అధిక మెజార్టీ చేకూర్చాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## దక్షిణ అభివృద్ధికీ..పెద్దకూలీలా..

### ఐదేళ్లూ శ్రమించాను కాలుష్యం తగ్గించి, ప్రజలకు... మంచి ఆరోగ్యం అందించాం

### 27వ వార్డులో ఉత్సాహంగా.. ఎమ్మెల్యే వాసుపల్లి ఎన్నికల ప్రచారం



విశాఖపట్నం: దక్షిణ నియోజకవర్గం అభివృద్ధికీ..పెద్ద కూళీలా ఈ ఐదేళ్లు ఎంతగానో శ్రమించానని.. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు. కాలుష్యం తగ్గించి ప్రజలకు మంచి ఆరోగ్య 0అందించానన్నారు. విశాఖ దక్షిణం, 27వ వార్డులో ఈ రోజు ఉత్సాహంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వాడవాడలా.. ఆయనకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ముఖ్యం గా మహిళలు హారతులతోఘన స్వాగతం పలికారు. ప్రతీ ఇంటికీ వెళ్లి ప్రజలను కలుసు కున్నారు. ఈ ఐదేళ్లు చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే ఏసి రూంలకు అంకితం అయిపోకుండాప్రతీ రోజూ ప్రజల్లోనే ఉన్నానని తెలిపారు. ప్రజలమధ్యలోప్రజాదర్బార్లు నిర్వహించి ప్రజలసమస్యలను వెంటవెంటనే పరిష్కరించా నన్నారు. డయల్ యువర్ ఎమ్మెల్యే ద్వారా ప్రజలు అడిగిన అన్నీ అభివృద్ధి పనులను పూర్తి చేశామన్నారు. ముఖ్యంగా కాలుష్యం తగ్గించడానికి చాలాశ్రమించానన్నారు. కాలుష్యం కారణంగా చనిపోయిన, అనారోగ్యం బారిన పడిన కుటుంబాలదయనీయ పరిస్థితుల సిఎం చంద్రబాబుదృష్టికి తీసుకెళ్లి ప్రజలకు స్వచ్ఛమైన, ఆరోగ్యమైనగాలిని అందించా , మన్నారు. పేద విద్యార్థులకు అండగా నిలిచామన్నారు. పాఠశాల, కళాశాలఫీజులు చెల్లించడమే కాకుండా వారికి పుస్తకాలు, యూనిఫాంలు అందజేశారు. వందలాది మంది సొంతఖర్చులతో చదివిస్తున్నాన న్నారు. వైజాగ్ డిఫెన్స్ అకాడమీలోపేద విద్యార్థుల కు ఉచిత విద్య అందిస్తామన్నారు. ప్రజల కోసం ఈ ఐదేళ్లు పెద్ద కూళలా పనిచేశానని స్పష్టం చేశారు. మరోమారు దీవెనలు అందించి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. వారు అధ్యక్షుడు బాపూ ఆనంద్, వానపల్లి రవికుమార్, రామానంద్, సారిపిల్లి మహేష్ కర్రి ధనలక్ష్మి భవానీ, గారి రాంబాబు,నవీన్, ధనలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సత్యదేవుని ప్రాకారసేవ



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో శనివారం స్వామివారి ప్రాకారసేవ అత్యంత ఘనంగా జరిగింది. ఉదయం 8 గం.లకు స్వామి,అమ్మవార్లను పల్లకిలో ఉంచి స్వామివారి ఆలయం ప్రధాన రాజగోపురం చుట్టూ భక్తుల గోవిందనామాల మధ్య ముమ్మారు ప్రదక్షిణ గావించారు.ఈ కార్యక్రమం లో ఎం.వి.సురేష్ బాబు,ఏసి ఈరంకి.జగన్నాధరావు,పిఆర్వో తులా.రాముడు, ఏఈవో ప్రసాద్,సూపరిం టెండెంట్ అనకాపల్లి. ప్రసాద్,సతీష్,టెంపుల్ ఇన్ స్పెక్టర్ పోల్నాటి.లక్ష్మీనారాయణ,దేవస్థానం పాలకమండలి సభ్యులు యనమల.రాజేష్, కొత్త.కొండబాబు తదితరులు పాల్గొన్నారు.అనంతరం స్వామి, అమ్మవార్లను మెట్ల మార్గం ద్వారా కొండదిగువకు తోడ్కొని వచ్చి అనంతరం వెండి పల్లకిలో గ్రామోత్సవం నిర్వహించారు.

## సత్యదేవుని సన్నిధిలో ఘనంగా ఏరువాక కార్యక్రమం



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో శ్రీ వికారినామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం కొండదిగువన జూనియర్ కళాశాల ప్రక్కన ఉన్న దేవస్థానం గార్డెన్ నందు ఉదయం 7 గంటలకు ఏరువాక కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు.

ఈ కార్య క్రమంలో ఉత్తమ రైతులను పండితులచే సత్కరించి వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో ఎం.వి.సురేష్ బాబు,ఏసి ఈరంకి.జగన్నాధరావు, పిఆర్వో తులా. రాముడు, దేవస్థానం పాలకమండలి సభ్యులు కొత్త.కొండబాబు, యనమల. రాజేష్,వీర్ల. సూరిబాబు, పేరూరి. గాంధి,దేవస్థానం అధికారులు, సిబ్బంది,రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాలయోగి ఆశయ సాధనకు నిరంతరం కృషిచేస్తా

అమలాపురం: మీ బాలయోగి మళ్ళీ వచ్చాడంటూ అమలాపురం పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి గంటి హరీష్ మాధుర్ చేస్తున్న ప్రచారం పార్లమెంట్ పరిధిలోని ప్రజలను ఆకట్టుకుంటోంది. హరీష్ మాధుర్ ప్రచారంలో తన తండ్రి గతంలో చేసిన అభివృద్ధిని ప్రస్తావించడంతో పాటు తన తండ్రి హయాంలో ఆగిపోయిన కొన్ని పథకాలను పూర్తిచేయడానికి తనకు అవకాశం కల్పించాలని కోరుతూ ఓట్లు అభ్యర్థిస్తున్న తీరుపట్ల ప్రజలు ఆకర్షితులవుతున్నారు. స్వర్గీయ జిఎంసి బాలయోగి కుమారునిగా ప్రజలతో మమేకమవుతూ తన తండ్రి వలే హరీష్ కూడా అందరితో కలిసిమెలిసి ప్రచారం కొనసాగిస్తుండటంతో యువత కూడా పెద్ద ఎత్తున హరీష్‌కు మద్ధతు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా అమలాపురం పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి హరీష్ మాట్లాడుతూ నాన్న ఆశయాల్లో మిగిలిన వాటిని ఆయన వారసునిగా నేను పూర్తి చేస్తానని, ప్రతి ఒక్కరినీ కలిసి ఓటు అభ్యర్థించాలని ఉందని కానీ సమయాభావ పరిస్థితుల వల్ల కలవలేకపోతున్నానని అన్నారు. చంద్రబాబునాయుడు మా కుటుంబానికి ఎప్పుడూ అండగా ఉంటూనే ఉన్నారని తెలిపారు. నాన్న ఈ ప్రాంతానికి చేసిన సేవలను దృష్టిలో ఉంచుకుని నన్ను లోక్‌సభ అభ్యర్థిగా ఎంపిక చేశారని, వారసునిగా బాలయోగి ఆశయ సాధన కోసం నిరంతరం శ్రమించి చంద్రబాబు నమ్మకాన్ని నిలబెడతానన్నారు. నాన్నే నాకు రాజకీయ స్ఫూర్తి ప్రధాత అని, ఆయన ఆలోచనలు, ఆశయాలను ప్రాధాన్యతా క్రమంలో అమలు చేసి ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు. చంద్రబాబు ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఆదరణకు కారణమవుతున్నాయని, దీనికితోడు నాన్న ఈ ప్రాంత ప్రజలకు చేసిన సేవలు అపూర్వ ఆదరణ చేకూరుస్తున్నాయన్నారు. ప్రజల నమ్మకాలను వమ్ముచేయకుండా వారికోసం పనిచేస్తానని హరీష్ హామీనిచ్చారు. ముఖ్యంగా మహిళల కోసం చేపట్టిన పసుపు-కుంకుమపథకం, రైతులకోసం అన్నదాత సుఖీభవ, వృద్దులకు పెన్షన్ పథకాలు టీడీపీకి ఓట్ల వర్షం కురిపిస్తుందన్న నమ్మకం నాకుం దన్నారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వం రంగా ఎంతో లబ్ది చేకూరిందని, ఏ ఇంటికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడు తున్నారన్నారు. రైల్వేలైన్ నిర్మాణం, జాతీయ రహదారి విస్తరణతోపాటు నాన్న ఇచ్చిన హామీలు, వారి ఆశయాలను అమలుచేయడంతో పాటు ప్రజల నుంచే అజెండాను తీసుకుని వారికి కావాల్సిన రీతిలో పనిచేయడమే నా లక్ష్యం అన్నారు. నేను నియోజకవర్గానికి ఆలస్యంగా వచ్చినందుకు ముందుగా ప్రజలు క్షమించాలన్నారు. ముఖ్యంగా అన్ని నియోజకవర్గాల్లోనూ రోడ్‌షోల ద్వారా ప్రజలకు చేరువవుతున్నానని, నాన్న బాలయోగి చేసిన అభివృద్ధినే ప్రచారాస్త్రంగా ఉపయోగించు కుంటున్నానని పేర్కొన్నారు. నన్ను అభ్యర్థిగా నిర్ణయించిన తర్వాత కార్యకర్తల మధ్యకు వచ్చానని, అయినప్పటికీ వారు నన్ను ఎంతగానో ఆదరిస్తున్నారని, వెళ్లిన ప్రతిచోటా యువత ఘనస్వాగతం పలుకుతున్నారని, ఇదంతా నాన్నపై వారికున్న అభిమానమని అన్నారు. వెళ్లిన ప్రతిచోటా మహిళలు సానుకూలంగా స్పందిస్తూ బాలయోగి కుమారుడిగా నన్ను ఎంతో అభిమానంగా పలకరి స్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పసుపు-కుంకుమ కానుక పట్ల వారు ఆనందంగా ఉన్నట్లు వారి మనోభావాలు తేట తెల్లంచేస్తున్నాయి. నా తండ్రి రాజకీయ వారసత్వంతో నేను ప్రజల ముందుకు వచ్చానని, ఉద్యోగరీత్యా ఐటీ రంగంలో స్థిరపడ్డానని, ప్రజలు చూపే ఆదరణ, అండదండల కంటే నాకు రాజకీయ అనుభవం ఏం కావాలని పేర్కొన్నారు. ఎన్నికల్లో తెలుగుదేశందే ఏకపక్ష విజయం సాధిస్తుందని, ప్రత్యర్థి పార్టీలు అడ్రస్లు కోల్పోవడం ఖాయమని, చంద్రబాబు చేసిన సంక్షేమ, అభివృద్ధే టీడీపీకి అండగా



ఉంటుందన్నారు. ప్రజా అజెండానే తీసుకుని వాటికి ప్రాధాన్యం ఇస్తానని, అంతకంటే ముందుగా నాన్న తల పెట్టి చేయలేకపోయిన ప్రాజెక్టులను సాధిస్తానన్నారు. రైల్వే లైన్ నిర్మాణం పూర్తిచేయడం, మంచినీటి పథకాలకు ప్రాధాన్యం, రోడ్లు, బ్రిడ్జిలు వంటివి నిర్మించడం నాన్న ఆశయాల్లో కొన్ని అన్నారు. లోక్‌సభ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో ఉన్న టీడీపీ అభ్యర్థులను సమన్వయం చేసుకుంటూ ప్రచారంలో మరింత దూకుడుగా వెళుతున్నానన్నారు. రోడ్ షోల ద్వారా ఆయా నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నానన్నారు. ఐటీ ప్రొఫెషనల్గా ఉంటూ రాజకీయాల్లోకి వచ్చిన నేను యువతను ఆకట్టుకోవడమే ప్రధాన లక్ష్యమని, కళాశాలల్లో విద్యార్థులను కలిసి ఓట్లు అభ్యర్థిస్తున్నానన్నారు.. వారితో ఓ విద్యార్థిగా మమేకమవుతూ చెరగని ముద్రను వేసుకోవడం ద్వారా వారి అభిమాన పాత్రుడవుతున్నానని, ఈ ఎన్నికల్లో తప్పకుండా గెలుస్తానని హరీష్ మాధుర్ ధీమా వ్యక్తం చేసారు.

## సత్యదేవుని సన్నిధిలో ఘనంగా ఉగాది వేడుకలు



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో ఉగాది ఉత్సవాలు ఘనంగా జరిగాయి.తెలుగు నూతన సంవత్సరాది కావడంతో భక్తులు,గ్రామస్థులు అధిక సంఖ్యలో సత్యదేవున్ని దర్శించు కున్నారు. స్వామివారి ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. అనివేటి మండపంలో సుందరంగా అలంకరింకరించిన వేదికపై స్వామి, అమ్మవార్లను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకస్వాములు,వేదపండితులు ముందుగా గణపతిపూజ, పుణ్యాహవచనం చేసారు. అనంతరం వికారి నామ సంవత్సర పంచాగాన్ని పండితులు భక్తులకు,గ్రామస్థులకు చదివి వినిపించారు.

ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో ఎం.వి.సురేష్ బాబు,ఏసి ఈరంకి.జగన్నాధరావు,పిఆర్వో తులా.రాముడు, ఏఈవో ప్రసాద్,సూపరింటెండెంట్లు అనకాపల్లి. ప్రసాద్, సతీష్, బలువు.సత్య శ్రీనివాస్, గొల్లు.సత్యనారాయణ, టెంపుల్ ఇన్ స్పెక్టర్ పోల్నాటి. లక్ష్మీనారాయణ, పాలకమండలి సభ్యులు యనమల.రాజేష్, కొత్త.కొండబాబు మరియు దేవస్థానం అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.పంచాంగ శ్రవణం అనంతరం దేవస్థానం వారిచే ముద్రించిన వికారి నామ సంవత్సర పుస్తకాలు భక్తులకు ఉచితంగా వితరణ చేశారు.

# టీడీపీవి దిగజారుడు రాజకీయాలు

## - చివరి వరకు అప్రమత్తంగా ఉండండి - 33, 34వ వార్డు నాయకులతో కె.కె.రాజు



విశాఖపట్నం : టీడీపీ నేతలు బరి తెగించారు. దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారు. చివరి ఓటు పోలయ్యే వరకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు అన్నారు. నియోజకవర్గంలోని 33, 34వ వార్డు కార్యాలయంలో పార్టీ బూత్ కన్వీనర్లు, ఏజెంట్లు, స్థానిక నాయకులతో శనివారం సాయంత్రం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీకి ఓటమి భయం పట్టుకుందని.. అందుకే అక్రమాలకు తెరతీస్తున్నారని ఆరోపించారు. టీడీపీ ప్రభుత్వం ఏర్పడిన నుంచే కొనుగోళ్ల పర్వానికి దిగినట్టే.. ఇపుడు ఉత్తరం నుంచి ఆ పార్టీ తరపున పోటీ చేస్తోన్న గంటా శ్రీనివాసరావు అంతకు మించిన అక్రమాలకు పాల్పడుతున్నారని ఎద్దేవా చేశారు. వార్డు స్థాయి నాయకుల కొనుగోళ్లు, లొంగకపోతే బెదిరింపులకు పాల్పడే అవకాశాలున్నాయన్నారు. ఎవరి బెదిరింపులకు భయపడాల్సిన పనిలేదని ధైర్యం చెప్పారు. ఎవరెన్ని అక్రమాలకు పాల్పడ్డా.. రానున్నది జగనన్న ప్రభుత్వమేనని భరోసా ఇచ్చారు. రాజకీయ ఊసరవెల్లి గంటాకు గట్టిగా బుద్ధి చెప్పేందుకు ప్రతి ఒక్కరూ నడుంబిగించాలని పిలుపునిచ్చారు. పార్టీ మేనిఫెస్టోను, నవరత్నాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. అంతకు ముందు 40, 41వ వార్డు కార్యాలయాలను ఆయన సందర్శించారు. స్థానిక వార్డు అధ్యక్షులు పార్టీ నేతలతో భేటీ అయ్యారు. పార్టీ అధికార ప్రతినిధి సనపల చంద్రమౌళితో సమావేశమై ఎన్నికల ప్రచార తీరుపై చర్చించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్ బాణాల శ్రీనివాసరావు, వార్డు అధ్యక్షులు దుప్పలపూడి శ్రీనివాసరావు, పైడి రమణ, గుజ్జు వెంకటరెడ్డి, సీహెచ్ ఈశ్వరరావు, ఆయా వార్డుల కార్యదర్శులు, నాయకులు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ ఉత్సావాలు

భీమునిపట్నం : భీమిలి గ్రామదేవత శ్రీశ్రీ శ్రీ నూ కాల మ్మ ఉత్సావాలు ఘనంగా జరిగాయి ఆఖరి రోజు ఉగాది సందర్భంగా శనివారం ఉదయం ఐదు నుండి అమ్మవారి దర్శనం కోసం భక్తులు. బా రీ సంఖ్యలో పోటెత్తారు. మాజీ మంత్రి వర్యులు ఆర్ ఎస్ డి పి ఎ యన్ రాజు, ఏం డో మెంట్ ఏ సీ లకు ఇఒ కీర్తి శ్రీనివాసరావు అమ్మవారిని దర్శిచుకున్నారు.

పూజా రులు చౌదరి సత్యరాజు,వెంకటేష్ లు భక్తులకు ఇబ్బందులు కలుగ కుండా దర్స నాలు చేయించారు. దేవాలయం వద్ద భక్తులకు ప్రసా ద వితరణచేశారు ఇందులో ఆలయ కమిటీ ఉత్సవ కమిటీ తదితరులు పాల్గొన్నారు.

## *2030 నాటికి మూడో ఆర్థిక శక్తిగా భారత్*

### *కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ*

దిల్లీ: రానున్న పదేళ్ల కాలంలో మన దేశ జీడీపీ 10 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందని, 2030 నాటికి ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ గల దేశంగా భారత్ ఎదుగుతుందని కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ అంచనా వేస్తున్నారు. వినియోగం, పెట్టుబడుల్లో వృద్ధితో ఇది సాధ్యమవుతుందని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. దిల్లీలోని శ్రీరామ్ కాలేజ్ ఆఫ్ కామర్స్‌లో జరిగిన ఓ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జైట్లీ అక్కడి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రస్తుతం మన దేశ జీడీపీ 2.9 బిలియన్ డాలర్లుగా ఉంది. 2024 నాటికి ఇది 5 బిలియన్ డాలర్లకు చేరుకునే అవకాశం ఉంది. 2030 లేదా 2031 నాటికి భారత జీడీపీ 10 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుంది. అప్పుడు మనం అమెరికా, చైనా తర్వాత ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థికశక్తి గల దేశంగా అవతరిస్తాం.



వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ చాణుక్యులు రాజ్యసభ సభ్యులు వేణుంబాక విజయ్ సాయి రెడ్డి వికారి నమ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తున్న విశాఖ యువజన అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ

## ఉగాది సందర్భంగా పెద్దింటి అమ్మవారి ప్రత్యేక పూజలు



ములగాడ: కోర్కెలు తీర్చే తల్లి మా పెద్దింటి అమ్మవారు వికారి నామ సంవత్సరం(ఉగాది) పండగ సందర్భంగా మల్కాపురం నగర వీధి లో కొలువై ఉన్న పెద్దింటి అమ్మవారి దర్శించుకోడానికి తెల్లవారుజాము నుండి భక్తులు అమ్మవారికి పసుపు కుంకుమలు అందించి ప్రత్యేక పూజలు గావించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ 49 వ వార్డు అధ్యక్షులు మజ్జి సోమేశ్ మల్కాపురం లా అండ్ ఆర్డర్ సిఐ లంక భాస్కర్ రావు పాల్గొని అమ్మవారికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు గావించి తీర్థప్రసాదాలు స్వీకరించారు కార్యక్రమంలో గ్రామ పెద్దలు అధిక శాతంలో భక్తులు పాల్గొన్నారు

# భవిష్యత్తు.. నా బాధ్యత

**మొదటి పేజీ తరువాయి**

పాల్గొన్నారు. అనంతరం మేనిఫెస్టోను విడుదల చేశారు. మీ భవిష్యత్తు.. నా బాధ్యత అని మేనిఫెస్టోకు నామకరణం చేశారు. ప్రధానంగా రైతులు, సామాన్యులు, యువత, మహిళలకు ఈ మేనిఫెస్టోలో పెద్దపీట వేశారు.

**మేనిఫెస్టోలో ముఖ్యమైన హామీలివే..**

అన్నదాతా సుఖీభవ పథకం ఐదేళ్లు అమలు. వచ్చే ఖరీఫ్ నుంచి కౌలు రైతులకూ ఈ పథకం వర్తింపు, వృద్ధాప్య పింఛన్‌దారుల అర్హత వయస్సును 65 నుంచి 60 ఏళ్లకు తగ్గింపు, డ్వాక్రా మహిళలకు పసుపు-కుంకుమ కొనసాగింపు, ఉచితంగా ఉన్నత విద్య ప్రభుత్వ పరిధిలో ఉన్న ఉద్యోగాలన్నీ భర్తీ చేయడం, అలాగే ప్రైవేటు రంగంలో ఉద్యోగ కల్పన, ఆరోగ్యశ్రీ పరిమితి రూ.5లక్షలకు పెంపు చంద్రన్నబీమా రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంపు పెళ్లి కానుక రూ.లక్షకు పెంపు, అందరికీ ఉచితంగా ఇళ్లు నిర్మించి ఇవ్వడం , ప్రతి ఎకరాకు నీళ్లందిస్తాం రైతులకు 12గంటల పాటు ఉచిత విద్యుత్.., రైతులందరికీ ఉచితంగా పంటల బీమా పథకం, రూ.5వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు. వ్యవసాయ పంటలకు గిట్టుబాటు ధరల కోసం ధరల స్థిరీకరణ నిధి, రైతులకు గిట్టుబాటు ధర వచ్చేలా మార్కెటింగ్ వ్యవస్థల బలోపేతం,' ప్రకృతి వ్యవసాయం ద్వారా ప్రజలకు అవసరమైన తాజా కూరగాయలు, పండ్లు సరఫరాకు ప్రత్యేక చర్యలు , రైతు ఉత్పత్తులకు నాణ్యమైన ధరలు లభించేలా చర్యలు

గిరిజన రైతులకు ఐటీడీఏ ద్వారా ఉచితంగా విత్తనాలు, పెట్టుబడి రాయితీలు, 40 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఉద్యాన పంటలు కోటి ఎకరాలకు విస్తరింపు

మరో 50 లక్షల ఎకరాల్లో డ్రిప్, స్ప్రింక్లర్ వ్యవస్థలు ఏర్పాటు, కోల్డ్ స్టోరేజీలు, ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు, వ్యవసాయం, అనుబంధ రంగాల్లో రైతు ఉత్పత్తిదారుల సంఘాలు

**చంద్రన్న బీమా రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు పెంపు**

చంద్రన్న భరోసా పింఛన్లు రూ.2వేల నుంచి 3వేలకు పెంపు, నిరుద్యోగ భృతిని రూ.2వేల నుంచి రూ.3వేలకు పెంచుతాం. ఇంటర్ పాసైతే చాలు నిరుద్యోగ భృతి ఇస్తాం, ఇంటర్ విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు ఇస్తాం, వృద్ధాప్య పింఛనుదారుల అర్హతను 65 నుంచి 60ఏళ్లకు తగ్గింపు చంద్రన్న పెళ్లికానుక కింద ఇచ్చే మొత్తం రూ.లక్షకు పెంపు, 20వేల జనాభా దాటిన పంచాయతీలు, మండల కేంద్రాల్లో అన్న క్యాంటీన్లు , యువతకు ఏటా ఉద్యోగాల భర్తీ చేస్తాం. కేంద్రంతో పోరాడి వ్యవసాయంతో నరేగా అనుసంధానం, ఆదివాసుల కోసం ప్రత్యేక బ్యాంక్ తీసుకొస్తాం. బీసీల్లో చేపల వేటకు వెళ్లే వారిలో క్రాప్ హాలిడే కింద రూ.10 వేలకు పెంపు. డీజిల్ ప్రోత్సాహకం రూ.10కి పెంపు. పేద కుటుంబాలకు పండుగల నాడు ఉచితంగా రెండు గ్యాస్ సిలిండర్లు వర్గీకరణలో పెండింగ్‌లో ఉన్న కులాలకు న్యాయం జరిగేలా చూస్తాం. రాజకీయ ప్రాతినిథ్యం లేని వడ్డెర, బ్రాహ్మణ కులాలకు ఎమ్మెల్సీ ఇస్తాం.

**డ్వాక్రా మహిళలకు ఉచితంగా స్మార్ట్ ఫోన్లు**

డ్వాక్రా మహిళలకు పసుపు - కుంకుమ పథకం కొనసాగింపు, మహిళా ఉద్యోగులకు ద్విచక్రవాహనాల కొనుగోలుకు రాయితీలు, ప్రతి మున్సిపాలిటీ, కార్పొరేషన్‌లో మహిళా వసతి గృహాలు , చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు కృషి, ఈ ఐదేళ్లలో కోటి మంది మహిళలకు రూ.లక్ష కోట్లు సాయం చేశాం. వచ్చే ఐదేళ్లలో ఆర్థిక సాయాన్ని 2లక్షల కోట్లకు పెంచుతాం. వడ్డీ రాయితీ పథకం అర్హత పరిమితి రూ.10లక్షలకు పెంపు, మహిళా సంఘాల సభ్యులు, వారి కుటుంబ సభ్యులకు ఉపాధి నైపుణ్య శిక్షణ, ప్రతి మహిళ కుటుంబ ఆదాయం నెలకు రూ.20వేలు వచ్చేలా పథకాలు

**ఏపీని పోషకాహార లోపం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం**

రాష్ట్రంలో 15,358 అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు, గ్రామీణ ప్రాంతాల్లో మోడల్ ప్రీ స్కూళ్ల ద్వారా నాణ్యమైన విద్య, ప్రీ స్కూళ్లలో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు ప్రారంభం, గిరిజన ప్రాంతాల గర్భిణులకు హోమ్ ఫర్ ప్రెగ్నంట్ ఉమెన్ ఏర్పాటు, రూ.100 కోట్లతో ఇన్నోవేటివ్ ఫండ్, రాజమహేంద్రవరం, ఏలూరు, తిరుపతిని ఇన్నోవేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతాం. మెగా టెక్స్‌టైల్ ప్లాంట్లలో 3 లక్షల ఉద్యోగాలు. తిరుపతిలో ఎలక్ట్రానిక్ క్లస్టర్ పెద్ద ఎత్తున తీసుకొస్తాం. విశాఖపట్నంలో ప్రపంచంలోనే అతిపెద్ద డేటా సెంటర్. 100 శాతం అక్షరాస్యత సాధన దిశగా కృషి ఆరోగ్య పర్యాటకాన్ని (హెల్త్ టూరిజం) అభివృద్ధి చేస్తాం.

**విదేశీ విద్యకు ఉపకార వేతనాలు రూ.25లక్షలకు పెంపు**

రైతు పంట ఉత్పత్తులను నేరుగా విక్రయించుకునేలా ఏర్పాటు చిన్న ఆక్వా రైతులు, రైతు గ్రూపులకు రాయితీలు, కోల్డ్ స్టోరేజీల సౌకర్యం తీర ప్రాంతాల్లో మత్స్యకారులకు అవసరం మేరకు జెట్టీల నిర్మాణం, ఫిషరీస్ యూనివర్సిటీ, ఫిషరీస్ పాలిటెక్నిక్ స్థాపిస్తాం

**ప్రత్యేక ఎస్టీ కమిషన్ ఏర్పాటు**

రూ.100 కోట్లతో అంబేడ్కర్ స్మృతి వనం 2022 నాటికి పూర్తి చేస్తాం, రెండేళ్లలో జగ్జీవన్‌రామ్ స్మృతివనం, స్మారక నిర్మాణం పూర్తి, ప్రతి నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ యువతకు స్వయం ఉపాధి, అంబేడ్కర్ స్టడీ సర్కిల్స్ మరో 7 జిల్లాలకు విస్తరణ, ప్రతి జిల్లా కేంద్రంలో అంబేడ్కర్ గ్రంథాలయం ఏర్పాటు, ఎస్సీలకు 100, ఎస్టీలకు 50 రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు , ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళికల కాలపరిమితి 2033 వరకు పొడిగింపు, ఆదివాసీల అభివృద్ధికి స్త్రీనిది తరహాలో ఆదివాసీ బ్యాంకు ఏర్పాటు, ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ, జనాభా దామాషా మేరకు మాదిగల అభ్యున్నతికి నిధుల మంజూరు, అన్ని వర్గాల పేద విద్యార్థులకు పూర్తిగా ఫీజు బోధనా రుసుం చెల్లింపు, వెనుకబడిన తరగతులకు మరో 200 గురుకులాల ఏర్పాటు, ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ ఎస్టేట్లలో బీసీలకు 25శాతం కేటాయింపు ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ ఎస్టేట్లలో మహిళలకు 33శాతం కేటాయింపు , కళింగ కోమట్లకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాం,' బీసీ ఉప ప్రణాళిక చట్టానికి విధివిధానాలు రూపొందించి అమలు చేస్తాం,' స్వయం ఉపాధిలో భాగంగా కారు రుణాలపై 25 శాతం రాయితీ బీసీలకు కార్పొరేషన్ల ద్వారా రూ.లక్ష రుణం మంజూరు' ఎంఎస్‌ఎంఈ పథకం ద్వారా చిన్న తరహా పరిశ్రమలకు 25శాతం రాయితీతో రుణాలు, ఆధునిక టెక్నాలజీతో షాపులు, షోరూంలు పెట్టుకునే బీసీలకు రూ.5లక్షల సాయం', వడ్డెర కార్మికుల ఉపాధికి రాయితీపై జేసీబీ, క్రషర్స్ మంజూరు, పోటీ పరీక్షల శిక్షణకు అమరావతిలో రాష్ట్రస్థాయి బీసీ స్టడీ సర్కిల్,' బీసీ విద్యార్థుల వసతి గృహాలకు కొత్త భవనాల నిర్మాణం, వెనుకబడిన వర్గాలను కులం పేరుతో దూషించడాన్ని నిషేధిస్తాం

**చేనేత కుటుంబాలకు ఉచిత ఆరోగ్య బీమా**

ఆప్కో పెండింగ్ బకాయిల విడుదలకు గ్రీన్ ఛానల్ ఏర్పాటు, పట్టుదారం కొనుగోలుపై చేనేతకార్మికుల ఖాతాకు నేరుగా రాయితీ నగదు,' ప్రతి చేనేత కుటుంబం ఖాతాలో ఏటా రూ.4వేల జీవన భృతి

**కాపుల సంక్షేమానికి రూ.5వేల కోట్లు**

కాపులకు ప్రకటించిన 5శాతం రిజర్వేషన్లు విద్య, ఉద్యోగ రంగాల్లో అమలు, వచ్చే ఐదేళ్లలో కాపుల సంక్షేమానికి రూ.5వేల కోట్లు కేటాయిస్తాం. నిర్మాణంలో ఉన్న కాపు భవనాలన్నీ పూర్తి చేస్తాం. కాపు యువత, మహిళల నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం

**ప్రైవేటు దేవాలయాల అర్చకులకు చంద్రన్నబీమా**

అగ్రవర్ణ పేదలకు విద్య, వైద్యం, గృహ నిర్మాణ పథకాలు అమలు బ్రాహ్మణ, వైశ్య, క్షత్రియ కార్పొరేషన్లకు నిధుల కేటాయింపు, అగ్ర కులాల్లోని పేదల చదువు, స్వయం ఉపాధికి ఈబీసీ కార్పొరేషన్ ద్వారా సాయం

**రెండో భాషగా ఉర్దూ పకడ్బందీగా అమలు**

ఇమామ్‌లకు రూ.7వేలు, మౌజమ్‌లకు రూ.5వేలు పారితోషికం పెంపు. నగదు నేరుగా వారి ఖాతాల్లోకే బదిలీ. ,ఖాళీగా ఉన్న ఉర్దూ ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీ

**దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించేలా కేంద్రంపై ఒత్తిడి**

ప్రతిజిల్లాలో క్రైస్తవ భవనం నిర్మాణం, క్రైస్తవుల జెరూసలేం యాత్రకు బడ్జెట్ పెంపు, క్రైస్తవుల శ్మశానాలకు ప్రభుత్వ భూములు కేటాయింపు , చర్చిలు, క్రైస్తవ ఆస్తులను సర్వే చేయించి హక్కు పత్రాల మంజూరు

**మానసిక వికలాంగులకు నెలకు రూ.3వేలు పింఛను**

దివ్యాంగులకు 3 చక్రాల మోటరైజ్డ్ సైకిళ్ల పంపిణీ, వారికి అన్ని రకాల ఆర్టీసీ బస్సుల్లో రాయితీలు , దివ్యాంగుల్లో అర్హులైన విభిన్న ప్రతిభావంతులకు గృహ వసతి

**క్రీడల ప్రోత్సాహానికి ప్రత్యేక పాలసీ**

రూ.10లక్షల లోపు పెట్టుబడితో స్థాపించే పరిశ్రమల వడ్డీని ప్రభుత్వమే భరిస్తుంది. రూ.100 కోట్లతో ఇన్నోవేషన్, మెంబర్ కాపిటల్ ఫండ్ ఏర్పాటు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రాయితీపై రుణాలు

**ఏడాదిలో పోలవరం పూర్తి.. 40లక్షల ఎకరాలకు సాగునీరు**

రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి జలభద్రత కల్పించేలా సంకల్పం , తాగునీటికి, సాగునీటికి, పరిశ్రమలకు పుష్కలంగా నీరు, రెండు కోట్ల ఎకరాల భూమిని సాగులోకి తీసుకొస్తాం, పోలవరం ద్వారా పరిశ్రమలకు 23.44 టీఎంసీలు, విశాఖకు తాగునీరు ఇస్తాం. 960 మెగావాట్ల జల విద్యుత్ ప్రాజెక్టును పూర్తి చేస్తాం. 540 గ్రామాల్లో 28.5లక్షల మందికి తాగునీటి వసతి కల్పిస్తాం, మరో 50లక్షల ఎకరాల్లో డ్రిప్, స్ప్రింక్లర్ ఇరిగేషన్ వ్యవస్థలు 2020 నాటికి ప్రతి మనిషికి 70 లీటర్ల నీటి సరఫరా జలధార పథకం ద్వారా అన్ని గ్రామాలకు రక్షిత నీటి సరఫరా

**అన్ని గ్రామాలకు బీటీ రహదారుల సౌకర్యం**

2వేలు జనాభా దాటిన ఆవాసాల్లో డ్రైనేజీ సౌకర్యం, అన్ని గ్రామ పంచాయతీల్లో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు, అన్నిగ్రామ పంచాయతీల్లో అంగన్వాడీ శాశ్వత భవనాలు, ప్రభుత్వ పాఠశాలలకు మరుగుదొడ్లు, ప్రహరీ, ఆట స్థలాల సౌకర్యం

# కొత్త అధ్యాయానికి నాంది

**మొదటి పేజీ తరువాయి**

అమరావతిలోని ఆ పార్టీ కార్యాలయంలో శనివారం మేనిఫెస్టోను విడుదల చేశారు. అంతకుముందు పంచాంగ శ్రవణం కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో ఓ కొత్త అధ్యాయాన్ని మొదలుపెడుతున్నామని, మేనిఫెస్టోలోని అన్ని అంశాలను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. వైకాపా మేనిఫెస్టోను ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంచుతామని, దీన్ని చూపించి 2024లో మళ్లీ ఓట్లు అడుగుతానని వెల్లడించారు. మేనిఫెస్టోలో మెజారిటీ అంశాలు నవరత్నాలే అని వివరించారు.



**మేనిఫెస్టోలోని అంశాలివే.. రైతులకు..**

రైతుకు పెట్టుబడి కింద రూ.50 వేలు , పంటవేసే సమయానికి పెట్టుబడి కోసం మే నెలలో రూ.12,500 పంట బీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తుంది. రైతన్నలకు వడ్డీ లేని పంటరుణాలు, ఉచిత విద్యుత్, బోర్లు వేయిస్తాం. ఆక్వా రైతులకు కరెంటు ఛార్జీలు రూ.1.5లకే(యూనిట్) ఇస్తాం. వ్యవసాయానికి పగటిపూటే 9 గంటల కరెంటు , రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు , పంటవేసే ముందే ధరలు ప్రకటిస్తాం. గిట్టుబాటు ధరలకు భరోసా, రూ.4 వేల కోట్లతో ప్రకృతి విపత్తుల సహాయ నిధి., ప్రతి నియోజకవర్గంలో గోదాంలు, శీతలీకరణ గిడ్డంగులు, ఆహార శుద్ధి కేంద్రాల ఏర్పాటు, మొదటి ఏడాది సహకార సంఘాన్ని పునరుద్ధరిస్తాం. రెండో ఏడాది నుంచి సహకార డెయిరీకి పాలుపోసే రైతుకు లీటరుకు రూ.4 బోనస్, వ్యవసాయ ట్రాక్టర్లకు రోడ్ ట్యాక్స్ రద్దు. టోల్ ట్యాక్స్ రద్దు, వైఎస్ఆర్ బీమా ద్వారా రైతులకు రూ.7 లక్షల బీమా. ఆ డబ్బు అప్పుల వాళ్లకు చెందకుండా చట్టం, కౌలు రైతులకు వడ్డీ లేని రుణాలు. అన్ని ప్రయోజనాలు వారికి అందే వెసులుబాటు. నవరత్నాల్లోని అన్ని ప్రయోజనాలు వర్తింపు.

**అందరికీ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ**

రూ.5 లక్షలు ఆదాయం దాటని అన్ని వర్గాల వారికి వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ వర్తింపు , వైద్య ఖర్చు రూ.వెయ్యి దాటితే ఆరోగ్యశ్రీ కింద వైద్యం ఎన్ని లక్షలు ఖర్చయినా పూర్తిగా ఆరోగ్యశ్రీ.. ఏ నగరంలో చేయించుకున్నా వర్తింపు, చికిత్స తర్వాత విశ్రాంతి సమయంలో కుటుంబానికి చేయూత దీర్ఘ కాలిక వ్యాధులతో బాధపడేవారికి రూ.10 వేల పింఛను రెండేళ్లలో కార్పొరేటు ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వ ఆస్పత్రులు. ప్రభుత్వాసుపత్రుల్లో వైద్యుల సంఖ్య పెంపు అమ్మ ఒడి కార్యక్రమంలో భాగంగా పిల్లలను బడికి పంపితే రూ.15 వేలు 45 ఏళ్ల వయసు గల ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనారిటీ మహిళలకు మొదటి ఏడాది తర్వాత ఆయా కార్పొరేషన్ల ద్వారా రూ.75 వేల ఆర్థిక సాయం

పింఛను రూ.3వేలు.. ఉద్యోగాల భర్తీకి క్యాలెండర్ పింఛను రూ.3 వేలకు పెంపు. వికలాంగులకు రూ.3 వేలు పింఛను. పేదవారికి చదువుకయ్యే ఖర్చు పూర్తిగా ప్రభుత్వానిదే. ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పాటు వసతి, భోజనం ఖర్చులు కూడా ప్రభుత్వ బాధ్యత ప్రతి గ్రామంలో గ్రామ సచివాలయం ద్వారా అదే గ్రామానికి చెందిన చదువుకున్న యువతకు పది ఉద్యోగాలు ఉద్యోగాలు స్థానికులకే ఇచ్చేలా అసెంబ్లీ మొదటి సమావేశంలోనే బిల్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ యువతకు 50 శాతం రిజర్వేషన్లు **మద్యపాన నిషేధం..అగ్రిగోల్డ్ బాధితులకు మేలు**

సున్నా వడ్డీకే రుణాల పథకాన్ని మళ్లీ తెస్తాం. పొదుపు సంఘాల వడ్డీ డబ్బు బ్యాంకులకు ప్రభుత్వమే కడుతుంది. మద్యాన్ని నిషేధిస్తాం. మద్యాన్ని 5 నక్షత్రాల హోటళ్లకు మాత్రమే పరిమితం చేస్తాం. అగ్రిగోల్డ్ బాధితులకు రూ.1150 కోట్లు కేటాయింపు. 13 లక్షల బాధితులకు మేలు చేస్తాం. మిగిలిన వారికి తక్షణం పరిష్కారం దిశగా అడుగులు వేస్తాం. తిరుమలలో యాదవులు గుడి తలుపులు తెరిచే సంప్రదాయం పునరుద్ధరణ చనిపోయిన ప్రతి గొర్రెకు రూ.6 వేల బీమా

సొంత ట్యాక్సీ నడిపేవారికి ఏడాదికి రూ.10 వేలు 18 ఏళ్లు నిండి 60 ఏళ్లలోపు వయసు ఉన్న ఏ పౌరుడికైనా వైఎస్ఆర్ జీవన బీమా పథకం కింద సహజ మరణమైనా లక్ష రూపాయలు అందజేత.

**మాదిగ, రెల్లి, మాలలకు కార్పొరేషన్ ఏర్పాటు**

ఎస్సీ, ఎస్టీల యువతుల పెళ్లికి రూ.లక్ష గిరిజనులకు ప్రత్యేక జిల్లా ఏర్పాటు. అందులో విశ్వవిద్యాలయం, ఆస్పత్రి, కళాశాల ఏర్పాటు. ప్రతి ఐటీడీఏ పరిధిలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గం వారు ప్రమాదవశాత్తూ మరణిస్తే రూ.5 లక్షలు ప్రభుత్వ పాఠశాలలో చదువుల ప్రమాణాలు మార్చుతాం. ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన. మాతృభాషకు సముచిత స్థానం ప్రైవేటు విద్యా సంస్థల్లో ఫీజు తగ్గింపు. ప్రైవేటు ఉపాధ్యాయుల స్థితిగతుల మెరుగుకు రెగ్యులేటరీ కమిటీ

జర్నలిస్టులకు ఆయా ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు

**బీసీలకు..**

బీసీల అభ్యున్నతికి ఏటా రూ.15 వేల కోట్ల ఖర్చు అన్ని నామినేటెడ్ పదవుల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు 50 శాతం రిజర్వేషన్లు. వారి ఆర్థిక ఎదుగుదలకు అన్ని కాంట్రాక్టుల్లో 50 శాతం రిజర్వేషన్ చేస్తూ చట్టం బీసీలోని ఉపకులాల్లో వారికి కార్పొరేషన్లు ఏర్పాటు బీసీ యువతులకు పెళ్లి కానుక రూ.55 వేలకు పెంపు

బీసీ కులాల వారు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.5 లక్షలు వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకూ రూ.10 వేలకు ఆర్థిక సాయం పెంపు పడవలకు కొత్తగా అనుమతులు మంజూరు. ప్రమాదవశాత్తు చనిపోయిన కుటుంబాలకు రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రతి చేనేత కుటుంబానికి ఏడాదికి రూ.20 వేల ప్రోత్సాహకం కులవృత్తులు, చిరువ్యాపారులకు గుర్తింపు కార్డులు. వీరికి రూ.10 వేల వరకు సున్నా వడ్డీకే రుణాలు బీసీ హక్కులకు భంగం, నష్టం కలగకుండా ఉండే రిజర్వేషన్లకే వైకాపా మద్దతు కాపు కార్పొరేషన్‌కు ఏడాదికి రూ.2 వేల చొప్పున పదేళ్లలో రూ.10 వేల కోట్ల కేటాయింపు అర్చకులకు పదవీ విరమణ రద్దు. అర్చకులకు వేతనాల కోసం పంచాయతీ జనాభాను బట్టి రూ.10 నుంచి రూ.35 వేల వరకూ. ఇళ్ల స్థలాలు కేటాయించి ఇళ్ల నిర్మాణం

**ముస్లిం, మైనారిటీ యువతులకు పెళ్లికి రూ.లక్ష**

హజ్ యాత్రకు వెళ్లే వారికి ఆర్థిక సాయం. ఇమామ్, మౌజమ్‌లకు వేతనంగా రూ.15వేలు. ప్రమాదవశాత్తు ముస్లిం, మైనారిటీ మరణిస్తే రూ.5 లక్షలు క్రిస్టియన్ల యువతి వివాహానికి రూ.లక్ష ఆర్థిక సాయం.

పాస్టర్లకు వివాహ రిజిస్ట్రేషన్ సులభతరం. వారికి రూ.5వేలు గౌరవవేతనం ప్రమాదవశాత్తు క్రిస్టియన్లు మరణిస్తే రూ.5 లక్షలు అన్ని అగ్ర కులాల వారికి కార్పొరేషన్ల ఏర్పాటు జిల్లాల పెంపు.. సీపీఎస్ రద్దు , ప్రతి పార్లమెంటు నియోజకవర్గాన్ని ఓ జిల్లా చేస్తాం. పరిపాలన ప్రజల వద్దకే తీసుకెళ్తాం. రాజధానిని ఫ్రీజోన్‌గా మారుస్తూ అందరికీ ఉద్యోగాలు వచ్చే ప్రాంతంగా గుర్తిస్తూ వికేంద్రీకరణ లక్ష్యంగా రాష్ట్రంలోని మూడు ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తాం. గ్రామ సచివాలయాలు, పట్టణాల్లో వార్డు సచివాలయాలు ఏర్పాటు చేసి సమగ్రాభివృద్ధికి ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లేలా ఏర్పాటు ప్రభుత్వ ఉద్యోగులకు సీపీఎస్ రద్దు. పాత పింఛను విధానం అమలు. ఉద్యోగులు కోరుకున్న విధంగా 27 శాతం ఐఆర్. సకాలంలో పీఆర్సీ అమలు

**పోలీస్‌లకు వారాంతపు సెలవు అమలు**

అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, హోంగార్డులకు తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న జీతాల కన్నా రూ.వెయ్యి ఎక్కువగా ఇస్తాం.



భీమునిపట్నం : భీమిలి వైస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో ఎం ఎల్ ఏ అభ్యర్థి శ్రీ ముత్తం శెట్టి శ్రీనివాస రావు (అవంతి) పై అభిమానం తో పద్మనాభం మండలం, విజయరామాపురం, భీమిలి కి చెందిన మజ్జివలస, లక్ష్మీపురంకి చెందిన ప్రబోధ ఆనందాశ్రమ పీఠాధిపతి ఆచార్య ప్రభోదానంద యోగీశ్వరులు ఆధ్వర్యం లో సుమారు 100 కుటుంబాలు వైస్సార్సీపీ పార్టీ లోకి చేరారు. అవంతి శ్రీనివాస్ వాళ్ళకి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. అవంతి మాట్లాడుతూ త్వరలోనే రాజన్న రాజ్యం రాబోతుందని తను అధికారం లోకి రాగానే నవరత్నాల పథకాలు ప్రతి ఒక్కరికి చేరేలా చేస్తానని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో వీ సి వర్మ రాజు (మజ్జివలస ఆనందాశ్రమం గురూజీ), కే నారాయణ, బి. అక్షయ్, యస్ శ్రీనివాస రావు, వీ సి గౌతమ్ వర్మ వార్డ్ సభ్యులు , కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జనంలోకి దూసుకుపోతున్న సీతారాం



అనకాపల్లి : అసెంబ్లీ నియోజకవర్గం నుంచి గ్యాస్ సిలిండర్ గుర్తుతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొణతాల సీతారాం ప్రచార పరంగా అమిత వేగంతో జనం మధ్యకు దూసుకుపోతున్నారు. అలాగే ఓటర్ల నుంచి కూడా ఆయనకు విశేష స్పందన లభిస్తోంది. శనివారం లక్ష్మీదేవిపేట, బిఆర్టీకోలనీ, రామాపురం కోలనీ, కృష్ణాపురం, తదితర ప్రాంతాలలో ఆయన విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనకాపల్లి రాజకీయాల్లో మంచి మార్పు కోసం ఈ సారి తనకు అవకాశం కల్పించాలని కోరారు. తనను గెలిపిస్తే అన్ని సంక్షేమ పథకాలు ప్రజల పాదాల వద్దకు తీసుకెళ్లి అందజేస్తామన్నారు. స్థానికుడే నాయకుడు., నాయకుడే స్థానికుడు అనే నినాదంతో పోటీ చేసే జై అనకాపల్లి సేనను ప్రజలు ఆశీర్వదించి స్థానికతకు పెద్ద పీట వేయాలని ఈ సందర్భంగా సీతారాం కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ ఉమర్, దాడి బుజ్జి, ఉత్తాడ రామరాజు, కాండ్రేగుల సునీల్, సురభి హరీష్, గల్లా వినోద్, దాడి పరదేశినాయుడు, పామ్ పైడిరాజు, మారిశెట్టి శ్రీనివాసరావు, పండు గోవింద్ రాజనాల శ్రీకాంత్, సి.హెచ్.భాను .ఐనాల నాయుడు , కోరుకొండ సురేష్, కోరుకొండ జగదీష్ ,కాకినాడ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# 2014లో నా ఓటమికి తైనాలే కారణం

- గంటా ప్యాకేజీలకు తైనాల అమ్ముడైపోయాడు
- గంటా మైండ్ గేమ్ రాజకీయాలు మానుకోవాలి
- 'ఉత్తర' వెలమ జాతిని తైనాల టీడీపీకి తాకట్టు పెట్టారు
- తైనాల వెంట ఏ వెలమ నాయకుడు వెళ్లరు
- ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు చొక్కాకుల వెంకటరావు





విశాఖసిటీ: అవినీతి ఆరోపణలు, భూకబ్జాలకు మూల పురుషుడైన మంత్రి గంటా శ్రీనివాసరావు ప్యాకేజీలకు మాజీ ఎమ్మెల్యే తైనాల విజయకుమార్ అమ్ముడుపోయాడని ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు ధ్వజమెత్తారు.వైఎస్సార్‌సిపీ సీనియర్ నాయకుడు తైనాల విజయకుమార్ వైఎస్సార్‌సిపి నుండి టీడీపీ పార్టీలో చేరారు. ఈ విషయమై ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చొక్కాకుల వెంకటరావు మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీలో ఎన్నో కీలక పదవులను అనుభవించి ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో పార్టీ మారడంపై తైనాల పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని అన్నారు. గంటా ప్యాకేజీలకు తైనాల అమ్ముడుపోయాడంటూ ఆయన ఎద్దేవా చేశారు. ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ముఖ్యంగా ఉత్తర నియోజకవర్గంలో సుమారు 45 వేల మంది ఓటర్లు కలిగిన బలమైన సామాజిక వర్గం గల వెలమ కులస్తులంతా తమ వెంటే ఉన్నారంటూ తైనాల ప్రగడ్బాలు పలుకుతున్నారని, నిజానికి వెలమ సామాజిక వర్గాన్ని గుర్తించి తాము అధికారంలో వస్తే వెలమలకు ప్రత్యేక కార్పొరేషన్ చట్ట భద్రత చేస్తారని జగన్ మోహన్ రెడ్డి హామి ఇచ్చారని చొక్కాకుల తెలియజేశారు. విశాఖపట్నం జిల్లాలో 15 నియోజకవర్గాలలో 3 నియోజకవర్గాలలో వెలమలకు సీట్లు కేటాయించడం పట్ల వెలమ జాతి పట్ల జగన్మోహన్‌రెడ్డి యొక్క నిజాయితీ అర్థం అవుతుందని అన్నారు. 2014 సంవత్సరంలో జరిగిన ఎన్నికలలో ఉత్తర నియోజవర్గం నుండి తనకు అవకాశం కల్పించారని అప్పటికి ఇన్‌చార్జ్‌గా ఉన్న తైనాల విజయ్‌కుమార్ విలువలను మరిచి వెన్నుపోటు రాజకీయాలు చేస్తూ తన వద్ద నుండి భారీ మొత్తంలో నగదు తీసుకొని తన ఓటమికి ముఖ్య కారకుడు అయినాడని చొక్కాకుల తెలియజేశారు. నియోజవకవర్గంలో వెలమ కులస్తులను టీడీపీకి తాకట్టు పెట్టిన తైనాలకు ప్రజలే బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. ఇప్పటికే మేము తమ సామాజిక వర్గంతో మాట్లాడామని అయితే అసలు తైనాల విజయకుమార్ చెబితే మేముందుకు టీడీపీకి ఓట్లు వేస్తామని ప్రజలు అంటున్నారని తామంతా జగన్ వెంటే ఉంటామని ప్రజల్లో జగన్‌పై ఉన్న నమ్మకాన్ని చూస్తుంటే మరికొద్ది రోజుల్లో రాజన్న రాజ్యం స్థాపిస్తామని చొక్కాకుల తెలియజేశారు. ఉత్తర నియోజవర్గంలో ఉన్న వార్డు అధ్యక్షులకు టీడీపీ నుండి ప్యాకేజీల ఆహ్వానాలు అందుతున్నాయని గంటా శ్రీనివాసరావు రూరల్ ప్రాంతాల్లో మైండ్ గేమ్ ఆడినట్లు అర్బన్ ప్రాంతాల్లో ఆటలు సాగవని ధనబలంతో రాజకీయాలు మానుకోవాలని చొక్కాకుల అన్నారు. ఈ కార్యక్రమంలో రొంగలి జగన్నాథం మాట్లాడుతూ మంత్రి గంటా శ్రీనివాసరావు వలస పక్షిలా ఒక్కో ఎలక్షన్‌కు ఒక్కో నియోజకవర్గం మారుతూ ప్రజలను మోసం చేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర వెలమ సంక్షేమ సంఘం కార్యదర్శి రంధి పరదేశి నాయుడు మాట్లాడుతూ నీతి, నిజాయితీలను వదిలి దనార్జనే ధ్యేయంగా స్వీయ స్వలాభంతో ఒకరిద్దరు వెళ్లిపోవడం వలన వైసిపికి ఎటువంటి నష్టం లేదని మొదటి నుంచి తైనాల విజయ్‌కుమార్ విలువలు లేని నమ్మక ద్రోహంతో కూడిన వ్యక్తిగా తనకు తెలుసనని పరదేశి నాయుడు అన్నారు. ఒక సామాన్య వార్డు మెంబర్‌గా ఉన్న తైనాలను కార్పొరేటర్ స్థాయిని పెంచి అక్కడి నుంచి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించిన దివంగత నేత రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి విధేయుడుగా ఉండవల్సిపోయి వారి కుటుంబానికే వెన్నుపోటు పొడవడం తైనాల నీచరాజకీయాలకు నిదర్శనమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సనపల చంద్రమౌళి, తుల్లి చంద్రశేఖర్, రమ్యశ్రీ, కొటకల కుమార్, , కె. సతీష్, ఈశ్వరరావు, రత్నకర్, బాబా, యల్లాజీ, గుల్లిపిల్లి చంద్రమౌళి, రమణి, రాయుడు శ్రీనివాసరావు, మధులతనాయుడు మరియు పలు అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.


రామిత్రమా! అనకాపల్లి కాపాడుకుందాం సామాన్యుడి ఆవేదన నుండి పుట్టింది






జై అనకాపల్లి సేన

స్థానికుడే నాయకుడు, నాయకుడే స్థానికుడు

గ్యాస్ సిలిండర్ గుర్తుకే మన ఓటు

కొణతాల సీతారాం

ఓటు అడగడానికి కొణతాల సీతారాం గారికి ఉన్న అర్హతలు
ఇవి... ఆలోచించు మిత్రమా....!

- స్థానికుడు
- నిస్వార్థంగా ప్రజలకు సేవ చేసే మనిషి
- రాజ్యసభ సభ్యులు వి.వి. రమణ గారి తరువాత రైతులను అనకాపల్లి చరిత్రలో రెండో సారి రైతులను ఢిల్లీ రైలులో తీసుకువెళ్లి దేశ రాజధానిలో ధర్నా చేసిన రైతు పక్షపాతి
- రైతుల కోసం 90 రోజులు పాటు దీక్ష చేసిన నాయకత్వ లక్షణాలు
- వి.వి. రమణ షుగర్ ఫ్యాక్టరీకి నిధులు మంజూరుకు గాను విజయవాడలో 11 రోజులు పాటు ధర్నా చేసిన ఓర్పు, నిధులు సాధించికొచ్చిననేర్పు.
- గ్రామాల్లో అవసరం బట్టి ఆర్థిక, నిత్యావసర, వైద్య సాయంకోసం ఎలాంటి అధికారం ఆశించకుండా చేపట్టిన ఏకైక వ్యక్తి
- బాలికా విద్యను ప్రోత్సహించడంకోసం సొంత నిధులతో సైకిళ్లను పంపిణీ చేసిన ఉదారత రైతుల కోసం వ్యవసాయ బావులు సొంత నిధులతో ఏర్పాటు.
- తాగునీరు లేకుండా ఇబ్బందులు పడుతున్న గ్రామాల్లో సొంత నిధులతో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా అనకాపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న క్రీడాకారులకు అడుగడుగునా ప్రోత్సాహం




ఇవన్నీ ఆయన అధికారం లేకుండా జనం కోసం చేసింది. అందుకే ప్రజలకు ఆయనంటే ఇష్టం

పోలింగ్ తేది .. 11-4-2019 గురువారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు


VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com